తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
02 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :



# తుంగతుర్తి చెరువుకు నీరివ్వాలి



- తుంగతుర్తి చెరువుకు నీటి విడుదలకై నినదించిన రైతాంగం: స్పందించిన ప్రజాప్రతినిధులు
- కాలువ ప్రవహిస్తున్నా నిండని చెరువు: పంటలు ఎండిపోయి రైతులకు అశ్రు నయనాలు, జీవాలకు తీవ్ర తాగునీటి ఎద్దడి..
- జనం సాక్షి' పత్రికా కథనానికి విశేష స్పందన: స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు..
- ప్రభుత్వం, అధికారులకు విజ్ఞప్తి: 500 ఎకరాల ఆయకట్టును బతికించేలా తక్షణమే లిఫ్ట్ మంజూరు చేసి నీరు విడుదల చేయాలి..

**పెద్దవూర, అక్టోబర్ 1 (జనంసాక్షి)**
నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలోని పుల్యతండా నుండి ప్రారంభమై చలకుర్తి, పూలగూడెం, రామన్నగూడెం గుండా తుంగతుర్తికి ప్రవహిస్తున్న లోలెవల్ కాలువ నిండుగా పారుతున్నప్పటికీ, పక్కనే ఉన్న తుంగతుర్తి చెరువు మాత్రం నీళ్లు లేక ఎండిపోవడంతో స్థానిక రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. కాలువకు కేవలం 10 మీటర్ల దూరంలోనే చెరువు ఉన్నా నీటిని నింపకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని, బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని రైతులు వాపోతున్నారు. కాలువ నుంచి చెరువుకు నీటిని మళ్లించేలా తక్షణమే 'లిఫ్ట్' మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.
గత 25 రోజులుగా కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్నప్పటికీ నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా


జనంసాక్షి
ఖమ్మం - నల్లగొం
www.janamsakshi.org
13 సెప్టెంబర్ 2026
కాలువ పారుతున్నా... ఆయకట్టు ఎండుతున్నా!
జనంసాక్షి
13 Sep 2026 - Page 1

వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో నీరు లేకపోవడంతో మూగజీవాలకు, పశువులకు తాగడానికి కూడా వార్తా లోపలి పేజీలో

## డీజీపీ సీవీ ఆనంద్‌కు టెన్నిస్ అసోసియేషన్ సన్మానం



**కొత్తగూడెం క్రైమ్ అక్టోబర్ 01(జనంసాక్షి):** శ్యామల గోపాలన్ ఒమెాం 2026 టెన్నిస్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన డీజీపీ సీవీ ఆనంద్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిన సందర్భంగా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లు డీజీపీ సీవీ ఆనంద్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం శ్యామల గోపాలన్ ఒమెాం 2026 టోర్నమెంట్ జ్ఞాపికను అందజేశారు. టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా రావడానికి అంగీకరించి, ఆహ్వానాన్ని గౌరవించినందుకు డీజీపీ సీవీ ఆనంద్‌కు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు 59 మంది గిరిజన విద్యార్థులు

### అభినందించిన ఐటీడీఏ పీవో బి రాహుల్



**భద్రాచలం అక్టోబర్ 01 (జనంసాక్షి)**
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు క్రీడా రంగంలో సత్తా చాటారు. జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఏకంగా 59 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రత్యేకంగా అభినందించారు. కొత్త గూడెం లోని ప్రకాశం స్టేడియంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. మిగతా 2లో

ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు పెడుతుండగా

## విద్యుదాఘాతతో రైతు మృతి



**చింతపల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి)**
వ్యవసాయ పొలంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ రైతు మృతి చెందాడు. చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామానికి చెందిన గజ్జల మల్లారెడ్డి (40), తండ్రి లచ్చిరెడ్డి, సెప్టెంబర్ 30న మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తన వ్యవసాయ పొలం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు పెడు తుండగా ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ తీగలు చేతులకు తగిలాయి. దీంతో తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య గజ్జల రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## గాంధీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం

### సత్యం, అహింస, శాంతి విలువలను ఆచరించాలి : మాజీ ఎంపీ నామ



**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 1 (జనంసాక్షి)**
మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని నామ గుర్తుచేశారు. అహింస, సత్యాగ్రహం, సహనం వంటి ఆయుధాలతో ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహోద్యమాన్ని నడిపించిన మహనీయుడని పేర్కొన్నారు. గాంధీజీ జీవితం, ఆయన ఆలోచనా విధానం ప్రతి తరానికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాలకు న్యాయం జరగాలని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించాలని గాంధీజీ ఆకాంక్షించారని నామ ప్రస్తావించారు. గ్రామీణ భారతం అభివృద్ధి చెందితేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందనే గాంధీజీ ఆలోచనలను గుర్తుచేశారు. గ్రామ స్వరాజ్యం, స్వావలంబన, సామాజిక సమానత్వం వంటి ఆయన ఆశయాలు నేటికీ ప్రాధాన్యత కలిగి ఉన్నాయని వివరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ శాంతియుత ప్రజాస్వామ్య పోరాటం ద్వారా రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సుదీర్ఘంగా పోరాడారని నామ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు తీసుకెళ్లి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని నామ గుర్తుచేశారు. పల్లె ప్రగతి, గ్రామ పంచాయతీల బలోపేతం, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం వంటి చర్యల ద్వారా గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం కల్పించారని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం గాంధీజీ గ్రామ స్వరాజ్య ఆలోచనలకు అనుగుణంగా ఉందని తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని నామ కోరారు.

## అధునాతన ఆహార భద్రత కార్డుల పంపిణీ

**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం..**

**ఆహార భద్రత కార్డుకు భద్రత కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం. .**

**దేశంలో రాష్ట్రంలో ఎక్కడైనా సులభంగా ఆహార ధాన్యాలు పొందవచ్చు**





**మణుగూరు, అక్టోబర్ 01 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తోందని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ షెడ్యూల్డ్ తెగల (ఎస్టి) సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మణుగూరు మండలంలోని డివి ఫంక్షన్ హాల్ నందు స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు,చెక్కులను అంద చేశారు. మండలంలోని 14 గ్రామపంచాయతీలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు అధునాతన ఆహార భద్రత కార్డులు, అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తో పాటు అదునాతన ఆహార భద్రత కార్డే ప్రధాన ప్రాతిపదిక. ఈ స్మార్ కార్డుల ద్వారా లబ్ధిదారుల మిగతా 2లో

## తుంగతుర్తి చెరువుకు నీరివ్వాలి

చుక్క నీరు దొరకని పరిస్థితి ఏర్పడింది. బయట మేతకు వదిలే పరిస్థితి లేక కొట్టాల్లోనే కట్టేసి మేపడంతో పశువులు కాళ్ల నొప్పులతో బాధపడుతున్నాయని, వాటిని వెటర్నరీ ఆస్పత్రులకు తరలించడానికి రవాణా ఖర్చులతో అదనంగా నష్టపోతున్నామని రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.. అధికారులకు జీతాలు ఇచ్చేది కూడా రైతు కష్టార్జితం నుంచే" అని గుర్తుచేస్తూ, సుమారు 500 ఎకరాల ఆయకట్టు ఆధారపడిన తుంగతుర్తి చెరువుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరారు.

**'జనం సాక్షి' కథనానికి కదలివచ్చిన నాయకులు:**

తుంగతుర్తి చెరువు ఎండిపోవడం, రైతులు పడుతున్న అగ్నిపరీక్షపై 'జనం సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తక్షణమే స్పందించారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి , స్థానిక సర్పంచ్ మరియు గ్రామస్తులు గురువారం చెరువును, పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతుల సమస్య న్యాయమైనదని, 500 ఎకరాల పంటలను, తాగునీటి అవసరాలను కాపాడటానికి తక్షణమే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, ఎంఆర్వో మరియు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి చెరువుకు నీటిని విడుదల చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు అండగా ఉంటామని, ప్రభుత్వం వెంటనే స్పందించి కాలువ నుండి చెరువుకు లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## అధునాతన ఆహార భద్రత కార్డుల పంపిణీ

పూర్తి డిజిటల్ డేటా అందుబాటులో ఉండటం వల్ల, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మరింత సులభంగా, పారదర్శకంగా అందుతాయి అన్నారు. రేషన్ పంపిణీలో అక్రమాలను అడ్డుకుని, నిజమైన పేదలకు నిరంతర ఆహార భద్రత కల్పించడం కోసమే ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డుల వ్యవస్థను తీసుకువచ్చింది.జాతీయ పోర్టబిలిటీ ప్రమాణాల ప్రకారం ఈ కార్డులను రూపొందించారు. దీనివల్ల లబ్ధిదారులు దేశంలో లేదా రాష్ట్రంలో ఎక్కడికి వలస వెళ్లినా, ఏ చౌక ధరల దుకాణం (రేషన్ షాపు )నుంచైనా తమకు రావాల్సిన ఆహార ధాన్యాలను సులభంగా పొందవచ్చు అన్నారు.

**నకిలీ కార్డుల నివారణ, భద్రత:**

పాత కార్డులను సులభంగా నకిలీ (ఫేక్) చేసే అవకాశం ఉండేది. కానీ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రభుత్వ హోలోగ్రామ్, మైక్రో టెక్స్, ఇన్విజిబుల్ యూవీ లోగో వాటర్‌మార్క్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లను పొందుపరిచారు. దీనివల్ల కార్డుల నకిలీ తయారీకి, దుర్వినియోగానికి పూర్తిగా అడ్డుకట్ట పడుతుంది. దీనివల్ల నిజమైన లబ్ధిదారులకు మేలు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డిటి రామారావు, ఆర్ ఐ లు గోపి, రమేష్ ,14 గ్రామ పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచ్ లు , రేషన్ డీలర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షుడు కురం రవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## మాజీ మంత్రి జానారెడ్డి

**మాడుగులపల్లి, అక్టోబర్ 01( జనంసాక్షి ):**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గోపాలపురం గ్రామంలో మాజీ సర్పంచ్ బోడ యాదయ్య నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు నూతన గృహంలోకి అడుగుపెట్టిన బోడ యాదయ్య కుటుంబాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, స్థానిక సర్పంచ్‌లు జూలకంటి నాగిరెడ్డి, సైదిరెడ్డి, కొత్త దశరథ, నాగిరెడ్డి, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





**జాజిరెడ్డిగూడెం మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**

మండల పరిధిలోని పర్సాయపల్లి జడ్పీహెచ్ఎస్ కు చెందిన ఉపాధ్యాయుల లక్ష్మీనారాయణ, సురేష్ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందడంతో గురువారం వారిని పాఠశాలలో హెచ్ఎం జి. గోవర్ధన్ రెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్ కుంభం అండాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



**నియోజకవర్గస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన**

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**

అర్వపల్లి పీఎంశ్రీ జెడ్‌పీహెచ్ఎస్ కు చెందిన బాలికలు తుంగతుర్తి నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో అండర్ -17 విభాగంలో ప్రథమ బహుమతి సాధించి ప్రతిభ కనబరచడంతో వారిని గురువారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. మల్లేష్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ కుమార్, పుష్పవతి, వీరయ్య, సునంద, మంగ, ఇమాం పాల్గొన్నారు.

## రాఘవాపురంలో శ్రమదానం



**బీబీనగర్ (జనంసాక్షి):**

మండలంలోని రాఘవాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో గ్రామ ప్రజలందరు పాలుపంచుకోవాలని కోరారు. శ్రమదాన కార్యక్రమాలు చేపట్టడం వలన గ్రామ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవచ్చని, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ సిలువేరు కవిత మహేష్, పంచాయతీ సెక్రటరీ పల్ రెడ్డి కవిత, వార్డ్ సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జక్కి నగేష్, బండారి అశ్విని రాఘవేందర్, గుంటిమిది విజయలక్ష్మి రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

### అక్రమ అరెస్టులను ఖండిస్తూ మేళ్లచెరువులో సీపీఎం, ప్రజా సంఘాల నిరసన

**మేళ్లచెరువు జనంసాక్షి :** కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేళ్లచెరువు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వట్టేపు సైదులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా ఎన్నికల కమిషన్ పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజాస్వామ్యం లో అందరికి స్వేచ్ఛ ఉందని అక్రమ అరెస్టు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, ప్రజా సంఘాల మండల నాయకులు గుండు సైదులు, బద్దుల సైదులు, మేడిపల్లి అశోక్, జాల వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, మండల కార్యదర్శి లకావత్ శీను, తిరుపతి, వినోద్, బాలు, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు 59 మంది గిరిజన విద్యార్థులు

ఇందులో భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రెజ్లింగ్‌లో 16 మంది, హాకీలో 33 మంది, టాంగ్‌టాలో 10 మంది చొప్పున మొత్తం 59 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రెజ్లింగ్‌లో ఉప్పుసాక, పాల్వంచ, రేగళ్లతండా, కోయగూడెం, బొజ్జాయిగూడెం, పెదమిడిసిలేరు, అంకంపాలెం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హాకీలో పెదమిడిసిలేరు, గౌరారం, కొత్తపల్లి, పార్కలగండి, మార్రేడు, అనంతోగు పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. టాంగ్‌టాలో పాల్వంచ, అనంతోగు పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందిస్తూ డిప్యూటీ డైరెక్టర్ చందన అందించిన ప్రోత్సాహం, అధికారుల నిరంతర పర్యవేక్షణ, పీడీలు, పీఈటీలు అందించిన ప్రత్యేక శిక్షణతో విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభ వెలుగులోకి వచ్చిందని పీవో బి. రాహుల్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థులు




**రామన్నపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి):**

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. 28,29 తేదీలలో నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ పోటీలలో పాల్గొని అండర్ 14, విభాగంలో ఎస్.ప్రణీత, వి. మానస, ఎం. శరణ్య, పి.అమరనాథ్, అండర్ 17 విభాగంలో పి. నిషిత, ఎస్. అక్షిత, పి. నితిన్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, పి ఈ టి కల్పన ను కరస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## మైహోం సిమెంటు పరిశ్రమలో ఘనంగా వన మహోత్సవం

**మేళ్లచెరువు జనం సాక్షి**




స్థానిక మైహోం పరిశ్రమల మేళ్లచెరువు సిమెంటు పనులలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన వ్యవస్థాపకురాలు ఎం.ఏ. భారతి మరియు విభాగ అధిపతి శ్రీనివాస రావు హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కర్మాగార ఆవరణంలో అధికారులు, సిబ్బంది, కార్మికులచే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ప్రధాన వ్యవస్థాపకురాలు భారతి మాట్లాడుతూ – పర్యావరణ పరిరక్షణలో మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతే సేవలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



సూర్యాపేట జిల్లా నూతన డీఈఓగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును ఎస్ఎఫ్ఐ, బీసీ విద్యార్థి సంఘం నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, నిద్ర సంపత్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న పలు విద్యారంగ సమస్యలపై వారు చర్చించారు.

### విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో

# నిర్లక్ష్యాన్ని సహించేది లేదు



కలెక్టర్ దివాకర టిఎస్**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 01( జనంసాక్షి)**
రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని, విద్య, వసతి, భోజనం, ఇతర మౌళిక వసతుల విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.
అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులతో విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం అత్యంత సున్నితంగా వ్యవహరిస్తోందని కలెక్టర్ తెలిపారు. చిన్న పాటి ఘటనలను సైతం ఉన్నత స్థాయిలో పరిశీలిస్తున్నారని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక విభాగం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు.సీనియర్ అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శిస్తున్నప్పటికీ, సంబంధిత హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షించడం అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. వార్డెన్ హాస్టల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటే 90 శాతం సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. వచ్చే వారం నుంచి తాను రెసిడెన్షియల్ విద్యా సంస్థలను అర్ధరాత్రి, తెల్లవారుజామున వంటి అనూహ్య సమయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు. ఆ సమయంలో హాస్టల్ వార్డెన్ విధుల్లో లే
వంట సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోతే వారిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవచ్చని, పని చేయని సిబ్బందికి ఎలాంటి సిఫార్సులు చెల్లవని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించాలని అన్నారు. విద్యార్థులతో హాస్టల్ శుభ్రం చేయించడం వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.ప్రతి నెల ఒకసారి స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు లేదా మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు అధికారులు ముందుగానే షెడ్యూల్ రూపొందించాలని, నిర్ణయించిన తేదీన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరగకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో హాస్టల్ పరిసరాల్లోని పొదలను పూర్తిగా తొలగించి, అనవసరమైన పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోజువారీ పారిశుద్ధ్య పనులను మాత్రం హాస్టల్‌లోని పారిశుద్ధ్య సిబ్బందే నిర్వహించాలని స్పష్టం చేశారు.
ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు ప్రధానంగా నాణ్యత లేని ముడి సరుకులు, వంట ప్రదేశం, పాత్రలు పరిశుభ్రంగా లేకపోవడం, ఉద్దేశపూర్వకంగా కలుషితం చేయడం వంటి కారణాలు ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ మూడు అంశాలపై పూర్తి నియంత్రణ సాధించవచ్చని అన్నారు.
స్టోర్ ఇన్‌చార్జిలు సరుకులను స్వీకరించే ముందు వాటి నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే సరుకులను తిరస్కరించాలని సూచించారు. వంట సిబ్బందికి ఆహారం కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వాలని, వంటశాల, పాత్రలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు.హాస్టళ్లలో విద్యార్థులకు పాము కాటు, ఎలుక కాటు వంటి ఘటనలు జరగడం ఏమాత్రం సహించరానివని కలెక్టర్ అన్నారు. ఎలుకలు, పాములకు సంబంధించిన సమస్యలు ఉన్న చోట ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిధులు అవసరమైతే ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు పాము లేదా ఎలుక కాటు ఘటనలు జరగకుండా అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్ల వివరాలను సంబంధిత శాఖాధిపతులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. శాఖల నుంచి ప్రతిపాదనలు సమర్పిస్తే ఉపాధి హామీ పనుల క్రింద ప్రభుత్వ సంస్థల కేటగిరీలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.డైట్ చార్జీలు, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నుంచి త్వరలోనే క్లియర్ చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు, అద్దె చార్జీలు, విద్యుత్ బిల్లులు, ఏజెన్సీల వారీగా సిబ్బంది జీతాలు, తదితర అంశాల్లో ఎంత మొత్తం పెండింగ్‌లో ఉంది, సంబంధిత టోకెన్ నంబర్లతో సహా పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగా ప్రభుత్వంతో సంప్రదించి నిధులు త్వరగా విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.99 రోజుల పాటు అత్యంత సమర్థవంతంగా పనిచేసి ఒక్కరోజు నిర్లక్ష్యం చేసినా అనుకోని ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి రోజు, ప్రతి సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రతి రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యార్థులకు అందించాల్సిన స్కూల్ యూనిఫాంలు ఎంతమేరకు సరఫరా అయ్యాయి, ఇంకా ఎంతమేర పెండింగ్‌లో ఉన్నాయి అనే పూర్తి వివరాలను సంస్థల వారీగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.
అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మంజూరైన టాయిలెట్ నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.
ఈ సమావేశం లో జిల్లా ఎస్సి, బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, ఆర్ సీవో లు, హాస్టల్ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువ చివరి ఆయకట్టుకు సాగునీరు

**మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల జోక్యంతో పెరిగిన నీటి విడుదల**

**లీకేజీలు, అనధికార తూములకు చెక్**



**మాడ్గులపల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి):**
వర్షాభావంతో ఎండిపోతున్న మాడ్గులపల్లి మండలం తోపుచర్ల, వేములపల్లి మండలం మొల్కపట్నం చివరి ఆయకట్టు పంటలను కాపాడేందుకు ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి సహకారంతో సమస్యను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, జయవీర్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధుల ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు యాచారం, కన్నెకల్, జాజులగూడెంలలో తనిఖీలు చేసి అనధికార తూములు, లీకేజీలను పూడ్చే పనులు చేపట్టారు మరో 5-7 అంగుళాల నీటి మట్టం పెంచితే తోపుచర్లకు నీరు చేరుతుందని అధికారులు చెప్పడంతో తక్షణమే నీటి విడుదల పెంచాలని ఎంపీ రఘువీర్ రెడ్డి ఆదేశించారు చివరి ఎకరాకు నీరందే వరకు కాపలా ఉంటామని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులుగా లక్కపాక ప్రవీణ్ కుమార్

**సూర్యాపేట (జనంసాక్షి):**



తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన లక్కపాక ప్రవీణ్ కుమార్ ను నియమిస్తూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాల పరిరక్షణకు మొదటి నుండి ముందుండి పని చేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని అన్నారు.

## ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా సర్ ప్రక్రియను నిర్వహించాలి:

**ఆర్డీఓ వేణు మాధవరావు**



జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
సర్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బీఎల్ఓలు నిర్వహించాలని సూర్యాపేట ఆర్డీఓ ఆర్.వేణుమాధవరావు కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సర్ ప్రక్రియపై సమీక్షించారు. బీఎల్ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి తగిన పత్రాలను ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. భూభారతి కార్యక్రమం అమలుపై సమీక్ష జరిపారు. డివిజన్ వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాలలో భూముల రీసర్వే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ సమ్మెట అశ్వని పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రాములుమృతి



**కనగల్లు, అక్టోబర్ 1 (జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పొనుగోడు పూర చెరువు నీటి సంఘం మాజీ చైర్మన్ కొంక జానకి రాములు (93)అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశాడని ఆయన ఆశయాలను పార్టీ నాయకులు ముందుకు తీసుకుపోవాలని నాయకులు తెలిపారు. జానకి రాములు మృతి పట్ల టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, బిజెపి పార్టీలు సంతాపాన్ని ప్రకటించాయి.

### నేడు బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో

# వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

**కక్కిరేణి గ్రామ వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి**

**బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య**



**రామన్నపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
మండలంలోని కక్కిరేణి గ్రామంలో శుక్రవారం బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ వృద్ధులకు ఉచిత వైద్య సేవలతో పాటు దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్, పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం, విద్యార్థులకు బహుమతులు, పండ్లు పంపిణీ చేస్తున్నట్లు ఈశ్వరయ్య తెలిపారు. గ్రామ వృద్ధులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిజెపి నాయకునికి పాడే మోసిన జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్



**వలిగొండ, అక్టోబర్ 1 ( జనంసాక్షి):**
మండలంలోని లోతుకుంట గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బిజెపి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు పాక పుల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణిం చడం జరిగింది. ఆ విషయం తెలుసుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, పాడేమోసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ , బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పుల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి , మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ,బిజెపి జిల్లా నాయకులు లింగస్వామి, కిష్టయ్య, అశోక్ రెడ్డి, రామ నర్సు, జిల్లా మండల పార్టీ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన గర్భిణులకు వరంగా చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం





- నెలకు 3-4 నుంచి 50కి చేరిన ప్రసవాల సంఖ్య అధిక ప్రమాద ప్రసూతి కేసులకు సైతం స్థానికంగానే వైద్యం
- భద్రాచలానికి అత్యవసర తరలింపులు తగ్గిస్తూ కీలక సమయంలోనే వైద్య సేవలు
- కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మారుమూల గిరిజన ప్రాంతమైన చర్లలో మాతా, శిశు వైద్య సేవలు గణనీయంగా బలోపేతం అవుతున్నాయి. గతంలో నెలకు సగటున 3?4 ప్రసవాలు మాత్రమే జరిగే చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం నెలకు సుమారు 50 ప్రసవాలు జరిగే స్థాయికి సేవలు విస్తరించాయి. దీంతో అత్యవసర సమయాల్లో గర్భిణులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమీపంలోనే సురక్షిత ప్రసూతి సేవలు పొందుతున్నారు. గత సెప్టెంబర్‌లో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో 46 ప్రసవాలు జరిగాయి. వీటిలో 30 సాధారణ ప్రసవాలు, 16 శస్త్రచికిత్స ద్వారా ప్రసవాలు ఉన్నాయి. అదనంగా 8 అధిక ప్రమాద ప్రసూతి కేసులకు సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించారు. వీటిలో 4 గర్భధారణ రక్తపోటు సంబంధిత కేసులు, ఒక తీవ్రమైన గర్భధారణ రక్తపోటు కేసు, ఒక మావి వేరుపడిన కేసు, ఒకసారి కంటే ఎక్కువ ప్రసవించిన గర్భిణి కేసు, ఒక ప్రసవ మార్గం అడ్డంకి కేసు ఉన్నాయి. కీలక సమయంలోనే వైద్యం.. తల్లి, శిశువులకు భరోసాచర్ల నుంచి భద్రాచలం సుమారు 56 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రసూతి అత్యవసర పరిస్థితుల్లో రవాణా సమయం అత్యంత కీలకం. ముఖ్యంగా అధిక ప్రమాద గర్భిణులను అత్యవసర సమయంలో దూరంలోని ఆసుపత్రికి తరలించాల్సిన అవసరం తగ్గి, చర్లలోనే అవసరమైన ప్రసూతి, శస్త్రచికిత్స సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ఉపయోగకరంగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో కీలక సమయంలోనే వైద్య సేవలు అందించడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగుపడుతున్నాయి. స్థానికంగా సమగ్ర ప్రసూతి సేవలు అందుబాటులో ఉండటం మాతా, శిశు మరణాల నివారణలో కీలక పాత్ర పోషిస్తోంది. గర్భస్థ శిశు, గర్భిణుల పరీక్షల సేవలుచర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలను మరింత సమగ్రంగా అందించేందుకు గర్భస్థ శిశువు ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే ప్రత్యేక స్కానింగ్‌తో పాటు గర్భిణుల ఆరోగ్య పరీక్షల స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో అవసరమైన గర్భకాల పరీక్షలు, స్కానింగ్ సేవలను స్థానికంగానే పొందే అవకాశం ఏర్పడింది. ముగ్గురు వైద్య నిపుణులతో నిరంతర సేవలుప్రస్తుతం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒప్పంద ప్రాతిపదికన ఒక స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణుడు, ఒక మత్తుమందు వైద్య నిపుణుడు, రెగ్యులర్ ప్రాతిపదికన ఒక శిశు వైద్య నిపుణుడు అందుబాటులో ఉన్నారు. పరిమిత వైద్య వనరుల మధ్య కూడా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, శస్త్రచికిత్స గది సిబ్బంది సమన్వయంతో సాధారణ ప్రసవాలు, శస్త్రచికిత్స ప్రసవాలు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలతో పాటు అధిక ప్రమాద కేసులకు సేవలు అందిస్తున్నారు. కలెక్టర్ అంకిత్ సహకారంతో మౌలిక వసతుల బలోపేతంచర్ల వంటి మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను బలోపేతం చేయడంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అందిస్తున్న సహకారం కీలకంగా ఉంది. వైద్యులకు అదనపు ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, నర్సింగ్ సిబ్బంది తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వైద్య సేవల సమన్వయంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు నిరంతర పర్యవేక్షణ, చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ ఆధ్వర్యంలోని వైద్య, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషి ప్రసూతి సేవల విస్తరణకు దోహదపడింది. ప్రభుత్వ వైద్య సేవలపై పెరుగుతున్న నమ్మకంచర్లలో ప్రసూతి సేవలు బలోపేతం కావడంతో మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు తమ ప్రాంతానికి సమీపంలోనే సురక్షితమైన, సమయానుకూలమైన, నాణ్యమైన మాతా శిశు వైద్య సేవలు అందుతున్నాయి. అధిక ప్రమాద కేసుల నిర్వహణ, శస్త్రచికిత్స ప్రసవాలు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, గర్భిణుల ఆరోగ్య పరీక్షలు, స్కానింగ్ సేవలు స్థానికంగా అందుబాటులోకి రావడంతో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం మాతా శిశు ఆరోగ్య సేవలకు కీలక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. సేవలపై మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే తెల్లం ప్రశంసలుఇటీవల 30 పడకల చర్ల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఈ మారుమూల ప్రాంతంలో చర్ల ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవల గురించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని అభినందిస్తూ చర్లలో అందుతున్న వైద్య సేవలను పలు వేదికలపై కొనియాడారు.

## బాలలు నేరాల బాట పట్టకుండా సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్

### బాలల రక్షణ, చెడు వ్యసనాల నివారణపై సమగ్ర కార్యాచరణ అవసరం:జిల్లా ఎస్పీ





**నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 1,(జనంసాక్షి):** బాలలు నేరాల బాట పట్టకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. బాలల రక్షణ, బాల నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల వినియోగం నివారణ, బాలల హక్కుల పరిరక్షణకు సంబంధిత శాఖలు సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కోరారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థకు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో బాలలు నేరాల వైపు మళ్లడానికి గల కారణాలు, చెడు వ్యసనాలకు గురవుతున్న పరిస్థితులు, వాటిని అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల విద్య, ఆరోగ్యం, సంక్షేమం, రక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో చదువుపై ఆసక్తి పెంచడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైన వైద్య, మానసిక సహాయం అందించడం ద్వారా బాలలను నేరాలకు దూరంగా ఉంచవచ్చని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే కొంతమంది పిల్లలు దొంగతనాలు, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలతో పాటు వివిధ నేరాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

జిల్లాలో సుమారు 130 మంది బాలలు వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో భాగమైన అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు నేరాల వైపు మళ్లడానికి దారితీస్తున్న సామాజిక, కుటుంబ, ఆర్థిక, మానసిక కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, కుటుంబ సమస్యలు, పేదరికం, చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, మత్తు పదార్థాల సులభ లభ్యత, పాఠశాలలకు దూరమవడం వంటి అంశాల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఇసిడోర్ ఫిలిప్స్ మాట్లాడుతూ పిల్లలను హింస, దోపిడీ, బాల కార్మికత్వం, చెడు వ్యసనాలు, నేర ప్రవృత్తులు, ఇతర ప్రమాదాల నుంచి రక్షించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, అధికారులు, సమాజం సమష్టిగా బాధ్యత వహించాలని అన్నారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు వారి హక్కులను పరిరక్షించి, సరైన మార్గనిర్దేశం అందించాలని సూచించారు. బాలలు నేరాలకు పాల్పడిన సందర్భాల్లో కేవలం శిక్షాత్మక చర్యలకే పరిమితం కాకుండా వారి వయస్సు, కుటుంబ పరిస్థితులు, విద్య, మానసిక స్థితి, సామాజిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని చట్టబద్ధమైన బాల న్యాయ విధానాల ప్రకారం మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, కుటుంబ సహకారం, కౌన్సెలింగ్ ద్వారా బాలలు తిరిగి నేరాల వైపు వెళ్లకుండా సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయడం అందరి బాధ్యత అన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఎస్పీలు శివరాం రెడ్డి, రవి, శ్రీనివాస్ రావుతో పాటు విద్య, వైద్య ఆరోగ్యం, పోలీస్, యూత్ అండ్ స్పోర్ట్స్, పంచాయతీరాజ్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## అర్వపల్లిలో మాజీ మంత్రి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే దామోదర్ రెడ్డి విగ్రహావిష్కరణ, సభ



**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):** ప్రజాసేవకు ప్రతిరూపం దామోదర్‌రెడ్డి అని విగ్రహావిష్కరణసభలో పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం ఆర్వపల్లిలో దామోదర్‌రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, తుంగతుర్తిమాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విగ్రహాన్ని ఆయన ప్రథమవర్ధంతి సందర్భంగా గురువారం భువనగిరి ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, డీసీసీఅధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగరిగారి ప్రీతం, దామోదర్‌రెడ్డి సోదరులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగినసభలో వక్తలు మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి ప్రజల కోసం జీవితాంతం పనిచేసి ప్రజానాయకుడిగా పేరుసంపాదించు కున్నారని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమంకోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయనఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళిఅని తెలిపారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలను సాధించినఘనత ఆయనకే దక్కిందన్నారు. దామోదర్‌రెడ్డి తన వేల ఎకరాలభూములు ఇతర ఆస్తులను పేదలకు పంచడం గొప్ప విషయమన్నారు. ప్రతి పేద గుండెలో దామోదర్‌రెడ్డి ఎప్పటికీఉంటారని పేర్కొన్నారు. కాగా ఏపీసీసీ సభ్యుడు దామోదర్‌రెడ్డితనయుడు సర్వోత్తంరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి దామోదర్‌రెడ్డిఅడుగు జాడల్లో నడుస్తూ పేదలకు సేవలందిస్తూ కాంగ్రెస్‌కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా దామోదర్‌రెడ్డి ఆశయాలను నెరవేరుస్తానని చెప్పారు. కాగా ఈ సభలో డీసీసీఅధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడుచెవిటి వెంకన్న, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ మాట్లాడుతూ దామోదర్ రెడ్డితోతమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడిపెట్టారు. అలాగే ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న దామోదర్ రెడ్డినిస్మరించుకుంటూ పాడిన పాటలకు అభిమానులు బావోద్వేగానికిగురయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దరూరి యోగానందచారి అధ్యక్షతన జరిగిన సభలో మార్కెట్ చైర్మన్లు కొప్పుల వేణారెడ్డి,తీగల గిరిధర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిటి సభ్యుడు సంకేపల్లిసుధీర్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి, పోతు భాస్కర్, మీలా లక్ష్మాది, డీసీసీ ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, సామ అభిషేక్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మోరపాక సత్యం, పెసర సతీష్ రెడ్డి, డాక్టర్ బోయలపల్లి రేఖ, సర్పంచలు చిల్లంచర్ల విద్యాసాగర్, బింగి కృష్ణమూర్తి, మంచాల లలితరామ్మూర్తి,కుంటిగోర్ల శ్రీనివాస్, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఐఎంఏ హాలులో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

## శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్





**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 01(జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖ మరియు సింగరేణి సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ తరగతులు గురువారం కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హాజరై శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన 200 మంది అభ్యర్థులకు 60 పని దినాల పాటు ఉచిత శిక్షణ అందించనున్నారు. వివిధ అంశాల్లో నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో నాణ్యమైన శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్ఐ ఆపరేషన్స్ బి. రవి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ పట్టుదలతో చదివి, నిరంతరం సాధన చేస్తేనే పోలీస్ ఉద్యోగ లక్ష్యాన్ని సాధించగలరని అభ్యర్థులకు సూచించారు. శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరై అధ్యాపకులు అందించే సూచనలు, శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పోటీ పరీక్షల్లో ప్రశ్నలను సరిగ్గా అర్థం చేసుకొని, సమయపాలనతో సమాధానాలు రాసే విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, క్రమశిక్షణతో చదువుతూ, నిరంతరం సాధన చేయాలని అన్నారు. సరైన ప్రణాళిక, సమయపాలన, కష్టపడి చదవడం, పట్టుదలతో ముందుకు సాగితే ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించవచ్చని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ మరియు సింగరేణి సంస్థ సంయుక్తంగా కల్పిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సింగరేణి వెల్ఫేర్ డీజీఎం సునీల్ కుమార్, ఆర్ఐ ఆపరేషన్స్ బి. రవి, అధ్యాపక బృందం, పోలీస్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు అందించేందుకు గుర్తింపు శిబిరం

## రెండు నెలల్లో పరికరాల పంపిణీ



**చండూరు, అక్టోబర్ 1 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చండూరు మున్సిపాలిటీలో గురువారం దివ్యాంగుల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. చండూరు డివిజన్ పరిధిలోని మర్రిగూడ, ఘట్టుప్పల్ మండలాలకు చెందిన దివ్యాంగులను గుర్తించి, వారికి అవసరమైన సహాయ పరికరాలను ఉచితంగా అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.దివ్యాంగులకు ఏయే పరికరాలు అవసరమో వైద్య పరీక్షలు, పరిశీలనల ద్వారా గుర్తించి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉచితంగా అందించనున్నారు. చండూరులో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి, నల్గొండ జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మున్సిపాలిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గుర్తించిన లబ్ధిదారులకు సుమారు రెండు నెలల వ్యవధిలో అవసరమైన సహాయ పరికరాలను అందించనున్నట్లు తెలిపారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని హరిణి హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 01 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని ఇంద్రపల్లి హరిణి హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడు దేవరకొండ పవన్ కుమార్‌ను జూలూరుపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. 22.09.2026న మధ్యాహ్నం సుమారు 3 గంటల నుంచి 5 గంటల మధ్యలో వెంగన్నపాలెం గ్రామంలోని తన ఇంటి వద్ద ఇంద్రపల్లి హరిణి (18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు మృతురాలి తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొలుత అతీ.ఔనీ.155/2026 జ/బ 194 ఃఔూ కింద కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించగా, మెడకు వైర్ వంటి వస్తువుతో బిగించి హత్య చేసినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దీంతో కేసును జ/బ 103(1) ఃఔూ కింద హత్య కేసుగా మార్చారు.
దర్యాప్తులో మృతురాలు హరిణి, నిందితుడు దేవరకొండ పవన్ కుమార్ (22), గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నట్లు, వివాహం చేసుకోవాలని భావించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అయితే ఇరువురి కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదాల నేపథ్యంలో హరిణి పవన్ కుమార్‌ను వివాహం చేసుకోవడానికి నిరాకరించినట్లు, ఈ కారణంతోనే నిందితుడు హరిణిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది.హత్య అనంతరం నిందితుడు పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో నిందితుడు ఒంటిగూడిసె రోడ్‌లోని సీతారామ ప్రాజెక్టు కాలువ సమీపంలో దాచిపెట్టిన ఖా-28-ఉ-9583 నంబర్ గల గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని తీసుకుని దూర ప్రాంతానికి వెళ్లి ర్యాపిడోలో పని చేసుకుంటూ జీవించేందుకు ప్రయత్నిస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం పోలీసులకు అందింది.సమాచారం మేరకు జూలూరుపాడు సీఐ, ఎస్ఐ మరియు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు దేవరకొండ పవన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు:**
- ఖా-28-ఉ-9583 నంబర్ గల గ్లామర్ బైక్
- రెండు మొబైల్ ఫోన్లు - ఒకటి మృతురాలి ఫోన్, మరొకటి నిందితుడి ఫోన్
- బైక్ గేర్ వైర్ - నిందితుడు ధరించిన షర్ట్

ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



# కొత్తలింగాలలో ప్రభుత్వ భూమిని అక్రమించిన వారిపై రెవెన్యూ అధికారుల వేటు

## అక్టోబర్10లోగా నిర్మించిన షెడ్లు తొలగించాలని 43 మందికి తహశీల్దార్ నోటీసులు జారీ ?

**కామేపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి):**
మండల పరిధిలోని కొత్తలింగాల గ్రామ లోప్రభుత్వ భూమిని అక్రమంగా నిర్మించిన ఇండ్ల షెడ్లను వెంటనే తొలగించాలని కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది వారు గురువారం నోటీసులు జారీ చేసింది.
మండల తాసిల్దార్ కార్యాలయ అధికారుల సమాచారం ప్రకారం. కొత్తలింగాల గ్రామంలోని సర్వే నంబర్లు 120, 125, 126 పరిధిలోని ప్రభుత్వ భూమిలో 43 మంది వ్యక్తులు ఒక్కొక్కరు 384 చదరపు అడుగుల చొప్పున ఆక్రమించి అక్రమంగా ఇండ్ల షెడ్లు నిర్మించినట్లు రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించింది. ఈ మేరకు 1905 మద్రాసు ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ సెక్షన్ 7 కింద ఆక్రమణదారులకు ఆర్.సి.నెం: ః/296/2026 ద్వారా అధికారిక నోటీసులు 43 మందికి అందజేశారు. ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో సంబంధిత వ్యక్తులు తగిన వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో అక్టోబర్ 10వ తేదీలోపు సదరు ఆక్రమణలను స్వయంగా తొలగించుకోవాలని నోటీసులో స్పష్టం చేశారు.నిర్దేశిత గడువులోగా స్పందించకుంటే రెవెన్యూ చట్టాల ప్రకారం అక్రమ నిర్మాణాలను తొలగించి,భూమిని స్వాధీనం చేసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు. ?నోటీసుల,జారీ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తలింగాల రెవిన్యూ జిపిఓ సుజాత,పొన్నేకల్ రెవిన్యూ జిపిఓ బోలేషా,గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధుల పట్ల గౌరవం - సమాజం యొక్క బాధ్యత

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 1 (జనం సాక్షి )
అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలోని స్థానిక టీటీడీసీ భవనం లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 400 మంది వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
కార్యక్రమాన్ని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మాట్లాడుతూ, వృద్ధుల సంక్షేమం, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వృద్ధుల అనుభవాలు సమాజానికి ఎంతో విలువైనవని, వారి పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు.అనంతరం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వృద్ధులతో ఆనందాన్ని పంచుకున్నారు. వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను శాలువాలతో సన్మానించి, వారికి గొడుగులను బహుమతులుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వృద్ధుల హక్కులు, ఆరోగ్యం, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు తమ జీవిత అనుభవాలను పంచుకుని, తమ కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి ప్రమీల , అధికారులు, శ్రీనివాసరావు పోలేపొంగు. ఆంజనేయులు పద్మల వీరభద్రం నవీన్ శ్రీమతి పూర్ణిమ, కుక్కల సంధ్య, విజయ, సుమాంజలి, రత్నాకర్ , నాగమణి,అటెండర్ .మధు మరియు వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.వృద్ధుల పట్ల గౌరవం సమాజం యొక్క బాధ్య త అనే సందేశంతో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



### ఖమ్మం లోవివిధ స్టేషన్‌లలో SHOలుగా బాధ్యతలు స్వీకరించిన ఇన్ స్పెక్టర్లు

**ఖమ్మం టౌన్ అక్టోబర్ (1) జనంసాక్షి**

ఖమ్మం టూ టౌన్. ఖమ్మం అర్బన్ ఖమ్మం ట్రాపిక్ స్టేషన్ ల కు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ లుగా నూతన బాధ్యతలు. స్వీకరించిన ఇన్ స్పెక్టర్లు తీ. రామక్రిష్ణ. ఓ. నాగరాజు ఐ. శివప్రసాద్బాధ్యతలు స్వీకరించిన అనంత్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సునీల్ దత్ ను కలిసి పుష్ప గుచ్చం అందించారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష

**ఖమ్మం టౌన్, అక్టోబర్ 1 (జనంసాక్షి):**

ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని కొణిజర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 2025 మార్చి 15న నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడికి గౌరవ న్యాయస్థానం ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది.కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ ధారావత్ సీతారాములు (48) అదే గ్రామానికి చెందిన బానోత్ బాలాజీ ఇంటి వద్ద డ్రైనేజీ చెత్త తొలగించే విషయంలో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో 2025 మార్చి 15న బాలాజీపై చేతిలో ఉన్న పికాసీ పారతో తలపై కొట్టడంతో తీవ్ర గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుడిపై నేరం రుజువు కావడంతో భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 109(1) కింద ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొంది.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఎస్ఐ జి. సూరజ్ వ్యవహరించారు.

గురుకుల పాఠశాలకు 10 ఫ్యాన్ల వితరణ

## 20 వేల విలువైన ఫ్యాన్లను అందించిన సంకినేని కుటుంబం



**తుంగతుర్తి అక్టోబర్ 1(జనం సాక్షి)**

ప్రముఖ కాంట్రాక్టర్ సంకినేని కృష్ణారావు సతీమణి హేమలత జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో నీ టీఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాలకు గురువారం రూ.20 వేల విలువైన 10 ఫ్యాన్లను వితరణ చేశారు. సంకినేని కృష్ణారావు మనవడు మన్వై బాబు చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్‌కు ఫ్యాన్లను అందజేశారు. పాఠశాలకు గతంలో స్థలం అందించడంతో పాటు భవన నిర్మాణానికి సంకినేని కుటుంబం చేసిన కృషి అభినందనీయమని స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు. ప్రస్తుతం విద్యార్థుల సౌకర్యార్థం 10 ఫ్యాన్లను అందించడం ద్వారా విద్య పట్ల తమ కుటుంబానికి ఉన్న అభిమానం మరోసారి చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, పాఠశాల సిబ్బంది, స్థానిక ఉపసర్పంచ్ శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణదాసు, నాగరాజు, గాజుల మహేందర్, వార్డు సభ్యులు బొజ్జ యాదగిరి, నరేష్, నరసింహ, రాంబాబు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి నోడల్ అధికారిపై

# కలెక్టర్ కు ఫిర్యాదు

**ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు**

**మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్ పాషా**



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 01(జనం సాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రజావాణిలో పిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.అందులో భాగంగా పాల్వంచ పట్టణంలోని సర్వే నెంబర్ 708 లో 7.35 గుంటల స్థలాన్ని గతంలో కేటాయించడం జరిగిందని కాలక్రమేణా ఈ స్థలం ఆక్రమణకు గురిఅవ్వడంతో స్థానిక రెవెన్యూ అధికారులు ఇట్టి స్తలాన్ని రెండుసార్లు పంచనామా నిర్వహించి ప్రస్తుతం 2.26 గుంటల స్థలం మిగిలి ఉన్నట్లుగా గుర్తించి నిర్ధారణ చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులు ఇట్టి ముస్లిమ్ స్మశాన వాటికలో ఖననం చేయకుండా గతంలో అధికారులు నిలిపివేశారని ఈ స్థలంలో పూర్వీకుల సమాధులు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు మాత్రం అడ్డుకుంటున్నారని తెలిపారు. పాల్వంచలో సుమారు 15 వేల ముస్లిం జనాభా కలిగి ఉండి ముస్లిం లు చనిపోతే ఖననం చేయటానికి ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని. దీని దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటికలో చనిపోయిన ముస్లింలకు ఖననాలు చేయటానికి అనుమతి ఇవ్వాలని ఆగస్టు 17న ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేయగా అధికారులు నేటి వరకు ఎటువంటి సమాధానం ఇవ్వలేదని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి నటరాజ్ సెంటర్ లో గల ముస్లిం స్మశానవాటికలో ఖననాలకు అనుమతి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు

# కలగకుండా చర్యలు చేపట్టాలి

**బీఎల్ఓలే ఇంటింటికీ వెళ్లి నోటీసులు, పత్రాల సేకరణ చేపట్టాలి : సీఈఓ సుదర్శన్ రెడ్డి**

**అత్యవసర విచారణలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలి**

**ఫారం-6లో డిక్లరేషన్ తప్పనిసరి - పార్టీలకు ఫారం-6, 7, 8 వివరాలు అందుబాటులో ఉంచాలి**

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 01(జనంసాక్షి):**

ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రక్రియను పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులు, పత్రాల స్వీకరణ, విచారణలు, ఫారం-6, 7, 8 తదితర అంశాలపై సమీక్షించారు. ఐడీఓసీ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను కార్యాలయాలకు పిలిపించి నోటీసులు ఇవ్వడం లేదా పత్రాలు స్వీకరించడం చేయరాదని సీఈఓ స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు అవసరమైన పత్రాలను స్వీకరించాలని సూచించారు. అత్యవసరంగా చేపట్టాల్సిన విచారణలను సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని తెలిపారు. ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఈఓ ఆదేశించారు. అలాగే ఫారం-6, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.




ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ, ఓటర్లకు అవసరమైన సమాచారం సులభంగా అందేలా చూడాలని తెలిపారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు అంశంపై కూడా సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టమైన సూచనలు చేశారు. ఓటర్ల అర్హత పరిశీలనలో 31-10-2023ను కట్‌ఆఫ్ తేదీగా పరిగణించాలని ఆదేశించారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అందిన సూచనల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నోటీసులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, ప్రతి దశను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సూపరిడెంట్ రంగ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**తుంగతుర్తి అక్టోబర్ 1 (జనం సాక్షి)**

ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ సహాయ విస్తరణాధికారులు జోష్ణ, శ్వేత లు అన్నారు, గురువారం మండల పరిధిలో గొట్టిపర్తి, తుంగతుర్తి, కొత్తగూడెం, క్లస్టర్ నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు, ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల రైతులకు సంబంధించిన భూమి పంట తదిత వివరాలు నమోదు అవుతాయని అన్నారు, అంతేకాక ప్రభుత్వం అమలు చేసే వివిధ రైతు సంక్షేమ పథకాలు, సబ్సిడీ తదితర ప్రయోజనాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు,ఈ సందర్భంగా డిజిటల్ సర్వే ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు, సాగు చేస్తున్న పంట వివరాలను సంబంధిత సర్వే సిబ్బందికి అందించి పంట నమోదు ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. డిజిటల్ సర్వే ద్వారా భూమి, పంటలకు సంబంధించిన వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో నమోదు అవుతాయని, అందువల్ల రైతులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే ప్రతి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ రైతు సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియను రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## యాసంగిలో ఆరుతడి పంటలకే రైతులు ప్రాధాన్యత నివ్వాలి

**కనగల్లు, అక్టోబర్ 1 (జనం సాక్షి)**

ఎల్ఈఓ ప్రభావం వచ్చే మార్చి వరకు ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల కారణంగా కాదని ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి భూగర్భ జలాలు అడుగంటడం, కరెంటు కోతలు మొదలవడం తో యాసంగిలో వరి పంటలను వెయ్యవద్దని ఆరుతాడి పంటలకే రైతులు అధిక ప్రాధాన్యత నివ్వాలని మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ రైతులను కోరారు. గురువారం మండలంలోని పొనుగోడు గ్రామంలో రైతులతో సమావేశమై ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని వాతావరణ పరిస్థితులను గమనిస్తూ మొక్కజొన్న, వేరుశెనగ, లాంటి ఇతరపంటల వైపు రైతులు దుష్టి సారించాలన్నారు. అనంతరం రైతు పుల్కర మల్లయ్య పత్తి పంటలు పరిశీలించి వ్యవసాయంలో ఎలాంటి మెలుకువలు పాటించాలి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ పు లకరం అండాలు వెంకటేశం, ఉప సర్పంచ మార్గం సత్యనారాయణ, వార్డు సభ్యులు మెరుగు రేణుక, మల్లె పెల్లి పిచ్చయ్య, బొమ్మరబోయిన లక్ష్మయ్య, రైతులు సోము రాములు, కట్ట ఊశయ్య, కట్ట స్వామి, పులకరం కుమార్, జోగు నరసింహ, రామకృష్ణ, లింగయ్య, సత్యనారాయణ మల్లయ్య, ఏకాలపు శ్రీను, పి ఉషయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



# గిరిజన ముద్దుబిడ్డ ఉపాధ్యాయుడు తాటి బిక్షమయ్య సేవలు మరువలేనివి

**ఇటీవలే అకాల మరణంతో మృతి చెందిన తాటి బిక్షమయ్య చిత్రపటానికి పూలమాలవేసి పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించి సంతాపం తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు**




ఆళ్లపల్లి, అక్టోబర్ 1 (జనం సాక్షి):ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గిరిజన ముద్దుబిడ్డ, ఉపాధ్యాయుడు తాటి బిక్షమయ్య సేవలు మరువలేనివని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొనియాడారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆళ్లపల్లి, టేకులపల్లి మండల శాఖల ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం మూడ్‌తండాలోని ఆయన స్వగృహంలో సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ దర్శిని పత్రిక సంపాదకులు పి. నాగిరెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి. హరిలాల్ తదితరులు బిక్షమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. నాయకులు మాట్లాడుతూ గిరిజన మొదటి తరం ఉపాధ్యాయుల్లో బిక్షమయ్య ఒకరని, సుమారు 40 ఏళ్ల పాటు గిరిజన సంక్షేమ శాఖలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ వేలాది మంది గిరిజన, గిరిజనేతర విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని తెలిపారు.రవాణా సౌకర్యాలు, సరైన రహదారులు లేని రోజుల్లోనూ విధులకు క్రమం తప్పకుండా హాజరై విద్యార్థులకు బోధించారని పేర్కొన్నారు. ఆయన వద్ద విద్యనభ్యసించిన పలువురు గిరిజన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం ఆయన సేవలకు నిదర్శనమన్నారు. నిస్వార్థంగా పనిచేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు అకాల మరణం విద్యాలోకానికి, సమాజానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని అన్నారు.టీపీటీఎఫ్‌లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించిన బిక్షమయ్య ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు టీపీటీఎఫ్ కృషి చేస్తుందని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని ప్రయోజనాలు అందేలా సహకరిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి పూర్ణచంద్రరావు, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ పి. శ్రీనివాసరావు, ఆళ్లపల్లి ఎంఈఓ కొమరం శాంతారావు, ఏజీహెచ్ఎస్ అనంతోగు ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, పూర్వ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సమ్మయ్య, జిల్లా కార్యదర్శి జి. భాగ్యరావు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. ఆంతోని, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి హతిరాం, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: బత్తుల

**బూర్గంపహాడ్ అక్టోబరు 01 (జనంసాక్షి)**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ గౌరవ సలహాదారు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం బూర్గంపహాడ్ మండలం సారపాక సీఐటీయూ కార్యాలయంలో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికుల బీమా కార్డుల పునరుద్ధరణ, నవీకరణలో జాప్యం జరుగుతోందని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను వెంటనే అందించాలని కోరారు. చిన్నచిన్న నిబంధనల పేరుతో కార్మిక కుటుంబాలకు అందాల్సిన బీమా, ఇతర ప్రయోజనాలను నిలిపివేయడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోట మల్లయ్య, సీహెచ్ రమణయ్య, ఓర్సు పందు, నూనె వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల పాఠశాలల్లో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

**200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు.. మందుల పంపిణీ..**



**అశ్వాపురం, అక్టోబర్ 1 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ఆర్‌బీఎస్‌కే బృందం?బి ఆధ్వర్యంలో గురువారం అశ్వాపురం మండలంలోని మారుమూల ప్రాంతాలైన తుమ్మలచెరువు, వెంకటాపురం, ఎలకలగూడెం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 200 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కంటి సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన వైద్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ సాయి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ప్రశాంత్, ఏఎన్‌ఎంలు శ్రావణి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్లలో 'విబిజి రామ్‌జీ' పనుల పరిశీలన

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమలాల్**

**ఉపాధి హామీ ఎపిఓ శ్రీ రాణి ,గ్రామ సర్పంచ్ లుసి**





**కామేపల్లి,అక్టోబరు 01 (జనంసాక్షి):-** మండలంలోని ముచ్చర్ల గ్రామంలో 'వి.బి.జి. రామ్‌జీ' (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ) పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. స్థానిక రామస్వామిగుట్ట చుట్టూ కొండ ప్రాంత రక్షణ.నీటి నిల్వ కోసం తవ్వుతున్న కందకాల పనులను ఎంపీడీఓ ధరావత్ సోంలాల్, ఏపీఓ అద్దంకి శ్రీరాణి, గ్రామ సర్పంచ్ లుసీ ప్రత్యక్షంగా తనిఖీ చేసి,సిబ్బందికి పలు సూచనలు చేశారు.

?ఈ సందర్భంగా ఎంపీడీఓ ధరావత్ సోంలాల్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు.ప్రతి ఒక్క కూలీకి పని కల్పించడంతో పాటు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచాలని, రోజువారీ లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అనంతరం ఏపీఓ అద్దంకి శ్రీరాణి మాట్లాడుతూ గ్రామంలోని కూలీలందరూ ఉపాధి హామీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, నిబంధనల ప్రకారం కనీస రోజువారి వేతనం అందేలా కొలతల ప్రకారం పనులు చేపట్టాలని కోరారు. రామస్వామిగుట్ట పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న కందకాల తవ్వకం వల్ల భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ,ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్ఏ) మంజుల,వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది. గ్రామ ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రమ పాస్ పుస్తకాలతో భూముల ఆక్రమణ పై సబ్ కలెక్టర్ కు గిరిజనుల ఫిర్యాదు

**పెనుబల్లి అక్టోబర్ 1 (జనం సాక్షి )**

అక్రమపాసు పుస్తకాలతో ప్రభుత్వ, అటవీ భూములను కాజేయాలని చూస్తున్న గంగాదేవి పాడు గ్రామానికి, సత్తుపల్లి కి చెందిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన గిరిజన, గిరిజనేతర రైతులు గురువారం కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు ఫిర్యాదు చేశారు.పెనుబల్లి మండలం తాళ్లపెంట రెవెన్యూ పరిధిలో రెవెన్యూ రికార్డులను టాంపరింగ్ చేసి తప్పుడు పాస్‌బుక్కులు, టైటిల్ డీడ్లు, ఖాస్రా పహాణీలు సృష్టించి, ప్రభుత్వ, అటవీ భూములను కాజేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బాణోత్ హోమేశ్వరరావు, మాళోత్ హతిరాం, ఇస్లావత్ సోమల, ఓర్సు వెంకన్న, భూక్య బద్రు, ఈ రాములు, దంతలపల్లి వెంకటేశ్వర్లు, మాయల రాఘవులు, మల్లం పుల్లారావు, కాకా శ్రీను, ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. త్వరలో విచారణ చేపట్టి అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చినట్టు ఫిర్యాదుదారులు తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ కర్నాటి వెంకన్న



జాజిరెడ్డిగూడెం మండల **అక్టోబర్ 1 (జనంసాక్షి):** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామన్నగూడెం సర్పంచ్ కర్నాటి వెంకన్న కోరారు. గురువారం గ్రామ పంచాయతి కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయతి కార్యదర్శి సుధాకర్, డాక్టర్ నజీర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సఫాయి కార్మికుల ఆరోగ్యమే ప్రాధాన్యత

**- సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 01 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న సఫాయి కార్మికుల ఆరోగ్యం, భద్రతకు పంచాయతీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ తెలిపారు. స్వచ్ఛత సేవలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి అనురాధ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మితో కలిసి సఫాయి మిత్ర సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు బీమా సౌకర్యం కల్పించి, రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేశారు. విధి నిర్వహణలో చేతి తొడుగులు, మాస్కులు, రక్షణ పాదరక్షలు తప్పనిసరిగా ఉపయోగించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జమలా రెడ్డి, ఎంపీఓ రామకృష్ణ, ఉప సర్పంచ్ కన్నెధారి రమేష్, పంచాయతీ కార్యదర్శి రవి, ఐటీసీ అధికారి చెంగల్‌రావు, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజన అభ్యర్థులకు పోలీస్ ఉద్యోగాలపై ఉచిత శిక్షణ

### - ఐటిడీఏ పీవో బి రాహుల్

**భద్రాచలం అక్టోబర్ 01 (జనంసాక్షి)**




పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న గిరిజన అభ్యర్థులకు ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన 100 మంది అభ్యర్థులకు ఈ శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణలో ఉచిత భోజన, వసతి, కోచింగ్, స్టడీ మెటీరియల్‌తో పాటు పరీక్ష విధానంపై అవగాహన, శారీరక దారుఢ్య పరీక్షలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ నియామకానికి దరఖాస్తు చేసుకున్న గిరిజన అభ్యర్థులు, వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలకు మించని వారు అర్హులని తెలిపారు.అభ్యర్థులను స్క్రీనింగ్ పరీక్ష, మెరిట్, ఇంటర్, డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తామని చెప్పారు. అక్టోబర్ 1 నుంచి 7వ తేదీ వరకు ఐటీడీఏ భద్రాచలంలోని ఉపసంచాలకుల గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 10న స్క్రీనింగ్ పరీక్ష, 12న ఫలితాలు, ధ్రువపత్రాల పరిశీలన, 15 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. దరఖాస్తుతో కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలతో పాటు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల మెమోలు, 2026 పోలీస్ నియామకానికి దరఖాస్తు చేసిన రసీదు కాపీ జతచేయాలని సూచించారు. ఇతర వివరాలకు 8978477345 నంబర్‌లో డా. ఎం.వీర నాయక్‌ను సంప్రదించాలని పీవో రాహుల్ కోరారు.



## రఘునాథగూడెం గ్రామంలో రైతులతో సబ్-కలెక్టర్ ముఖాముఖి

**కల్లూరు అక్టోబర్ 1(జనంసాక్షి)**

కల్లూరు మండలం రఘునాథగూడెం గ్రామంలో కొనసాగుతున్న వ్యవసాయ భూముల రీ-సర్వే ప్రక్రియను సబ్-కలెక్టర్ అజయ్ యాదవ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన, రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. రీ-సర్వేకు సంబంధించిన అంశాలపై రైతుల అభిప్రాయాలు, సందేహాలు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రైతులు అందించిన సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి, రీ-సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కా సుధారాణి, తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో పయనించాలి

### ○ త్రివేణి పాఠశాలలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతులు

**ఖమ్మం, (జనంసాక్షి) :**



మహాత్ముల ఆదర్శాలు, వారి నిరాడంబర జీవనం నేటి తరానికి నిత్య స్ఫూర్తిదాయకమని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. స్థానిక త్రివేణి పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల దశ నుంచే సత్యం, అహింస, క్రమశిక్షణ, దేశభక్తి వంటి మహోన్నత విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. దేశ ప్రగతిలో యువతదే కీలక పాత్ర అని, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. శాస్త్రీజీ ప్రదర్శించిన నిజాయతీ, దేశ సేవను విద్యార్థులకు వివరించారు.

**ఆకట్టుకున్న వేషధారణలు..**

వేడుకల్లో భాగంగా విద్యార్థులు గాంధీజీ, శాస్త్రీజీలతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణల్లో మెరిశారు. వారి త్యాగాలను స్మరిస్తూ చేసిన ప్రసంగాలు, ఆలపించిన దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, బాలాజీ, క్యాంపస్ ఇన్‌ఛార్జి విక్టర్ ఛార్లెస్, రవాణా విభాగం ఇన్‌ఛార్జి సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు, జరిమానా

### మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి

**కల్లూరు,అక్టోబర్ 1( జనంసాక్షి)**




అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా కల్లూరు పురపాలక సంఘం పరిధిలో మాంసం, చికెన్ విక్రయాలను సంపూర్ణంగా నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణ రెడ్డి తెలిపారు. జంతువుల వధ, జీవహింసకు పాల్పడటం నిబంధనలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. కల్లూరు పురపాలక సంఘం పరిధిలోని మాంసం, చికెన్ వ్యాపారులు మున్సిపల్ ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అక్టోబర్ 2న ఎలాంటి మాంసం లేదా చికెన్ విక్రయాలు నిర్వహించరాదని, దుకాణాలను పూర్తిగా మూసివేయాలని సూచించారు.మున్సిపల్ ఉత్తర్వులను ధిక్కరించి ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తూ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించినట్లయితే, సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు, జరిమానా విధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గాంధీ జయంతి సందర్భంగా అహింస, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని కమిషనర్ కోరారు.

## చిన్నారి రుద్రన్ కార్తికేయన్ తొలి పుట్టినరోజు వేడుకల్లో

### ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్

**కల్లూరు అక్టోబర్ 1,( జనంసాక్షి)**

కల్లూరు మండలం యజ్ఞనారాయణపురం గ్రామానికి చెందిన పాములపాటి వెంకటేశ్వరరావు?లావణ్య దంపతుల మనవడు చిన్నారి రుద్రన్ కార్తికేయన్ తొలి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ పాల్గొని చిన్నారి రుద్రన్ కార్తికేయన్‌ను ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సంతోషంగా, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కె.వి.ఆర్ చౌదరి, నలజాల కిషోర్, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## గోండి-కోయ నిఘంటువు వర్క్‌షాప్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఎనిమిది రాష్ట్రాల నుంచి 120 మంది ప్రతినిధుల రాక..**

**- ఏర్పాట్లను పరిశీలించిన ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్.**

**భద్రాచలం అక్టోబర్ 01 (జనంసాక్షి)**



గోండి-కోయ భాషా ప్రామాణికరణ నిఘంటువు వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. అక్టోబర్ 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ వర్క్‌షాప్‌కు ఎనిమిది రాష్ట్రాల నుంచి సుమారు 120 మంది ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఐటీడీఏ అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి వర్క్‌షాప్ జరిగే గిరిజన భవన్, ప్రతినిధుల వసతి కోసం ఏర్పాటు చేసిన సమ్మక్క?సారక్క ఫంక్షన్ హాల్‌ను పరిశీలించారు. ప్రతినిధులకు వసతి, భోజనం, వర్క్‌షాప్ నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని సూచించారు. మహారాష్ట్ర, జార్ఖండ్, అసోం, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు, అధికారులు కూడా కార్యక్రమానికి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, రిటైర్డ్ ఏపీఎంవో రమణయ్య, మ్యూజియం ఇన్‌ఛార్జి వీరాస్వామి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 59 మంది రక్తదానం.. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటమే లక్ష్యం

### ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి జిల్లా శాఖ ఆధ్వర్యంలో..

**భద్రాచలం అక్టోబర్ 01 (జనంసాక్షి)**




జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఇంజిరాంలో 219వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 59 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శిబిరాన్ని ఆపరేషన్ కొంటా అధికారి, డీఐజీ రాజేష్ పాండే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, క్యాన్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి అత్యవసర సమయాల్లో రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ కమాండెంట్లు ప్రేమ్‌జీత్ కుమార్, విజయభాస్కర్, పార్థసారథి ఘోష్, విశ్వదీప్, సుధీర్‌కుమార్ చౌహాన్, వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, జవాన్లు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు రక్తదాతలను అభినందించారు. భద్రాచలంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి ఆధునిక సౌకర్యాలతో సురక్షితమైన రక్తాన్ని అవసరమైన వారికి అందిస్తోందని తెలిపారు. రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సీఆర్‌పీఎఫ్ అధికారులను రెడ్‌క్రాస్ ప్రతినిధులు సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్ఆర్ చంద్రప్రసాద్, జిల్లా కోశాధికారి టీవీ బాలయోగి, జిల్లా కార్యవర్గ సభ్యులు బీబీజీ తిలక్, ఎంబీ నర్సారెడ్డి, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ జవాన్ల మానవతా సేవ.. 59 యూనిట్ల రక్తదానం

**భద్రాచలం అక్టోబరు 01 (జనంసాక్షి)**



జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా సీఆర్పీఎఫ్ జవాన్లు మానవతా దృక్పథంతో రక్తదానం చేశారు. భద్రాచలం 141, ఎటపాక 212, కలివేరు 151 సీఆర్పీఎఫ్ బెటాలియన్ శిబిరాల్లో గురువారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి యువ వైద్యుడు డాక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బంది శిబిరాల్లో పాల్గొని జవాన్ల నుంచి మొత్తం 59 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఇందులో కలివేరు శిబిరంలో 22, భద్రాచలంలో 21, ఎటపాకలో 16 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సేకరించిన రక్తాన్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రక్తనిధి కేంద్రానికి తరలించారు. అవసరమైన పేద రోగులకు ఈ రక్తాన్ని వినియోగించనున్నట్లు డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. రక్తదానం చేసిన సీఆర్పీఎఫ్ అధికారులు, జవాన్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

## వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తల చేరిక



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 1(జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం గ్రామంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సీపీఐ, సీపీఎం, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్)కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు రెంటాల స్వామిదాసు,ముల్ల గిరి నరసింహారావు, గుమ్మడి ప్రవీణ్, రోషణ గోపి, సంగిశెట్టి ఉపేందర్, రెంటాల రామలింగం,దిండు విద్యాచరణ్, కొలిచలం వెంకటేష్, దుంపల సురేష్, దాసరి ఉపేందర్, నవీన్, మోర నారాయణ, కుడితిట్టి రవి సునీత, పెరుమాళ్ల రాజేష్, కందుల రాజు, గడదాసు విజయ్‌కుమార్, ఎలాబత్తిని ఉపేందర్, ఎస్‌కే జాకీర్, ముల్లగిరి భాస్కర్ తదితరులు వున్నారు. అనంతరం తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కళ్లెంవెంకటరెడ్డి,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షురాలు మందపల్లి నాగమణి, మండల నాయకులు బేతంపూడి రాయుడు,వక్కంతుల ఉపేందర్, మునిగంటి నరసింహారావు, కొమ్ము నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో సర్వ సభ్య సమావేశం



**ఎర్రుపాలెం, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ఎర్రుపాలెం,మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో శారదా దేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మధిర ఏఎంసీ, చైర్మన్, బండారు నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మండలంలో ఆర్ అండ్ బి రోడ్లు తదితర సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఆయన అభివృద్ధికి అధికారులు సహకారం అందిస్తూ బట్టి విక్రమార్కకు చెడ్డ పేరు లేకుండా సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. అలాగే నూతనంగా నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్లు వంతెనలు రోడ్డుపై వెళ్లే వాహనాలకు ఇబ్బంది లేకుండా సక్రమంగా నిర్మించాలని నిర్మించాలని అధికారులు సూచించారు. అలాగే ఆర్ అండ్ బి సైడ్ మార్జిన్ లపై కంపచెట్లు పిచ్చి చెట్లు పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని వెంటనే తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆరెంబి అధికారులకు సూచించారు. అలాగే రెవెన్యూ రిజిస్ట్రేషన్ సమస్యలపై పలువురు సర్పంచులు స్లాట్ బుక్ చేసుకున్న రైతులు రిజిస్ట్రేషన్ అయ్యే సమయానికి ఇనాం భూములను అసైన్డ్ భూములని పలు సాకులు చెబుతూ ఆర్డీవో కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం నుండి క్లియరెన్స్ లెటర్లు తేవాలని రైతులను స్లాట్ బుక్ చేసుకున్న భూములను రిజిస్ట్రేషన్ లు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాసిల్దార్ పై సమావేశంలో ఫిర్యాదు చేస్తూ పలువురు ఆరోపించారు. దీనిపై సమావేశంలో హాజరైన డిప్యూటీ తాసిల్దార్ స్పందిస్తూ తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పలు శాఖల అధికారులు శాఖల వారీగా వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శారద దేవి,ఎంపీ ఓ, త్యాగరాజు.కృష్ణ, సర్పంచులు, పలువురు,అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**పెనుబల్లి అక్టోబర్ 1(జనంసాక్షి)** అక్టోబర్ 2గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం పెనుబల్లి మండలం వీఎం బంజర్ రింగ్ సెంటర్లో గల గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, వి ఎం బంజర గ్రామ కమిటీ అధ్యక్షులు వంగా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఉన్న చెత్తను తొలగించారు. కార్యక్రమంలో వి.ఎం బంజర సర్పంచ్ భూక్య ప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మాళోతు రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, తాళ్లూరి శేఖర్ రావు పాల్గొన్నారు.

# సాక్ష్యం యాప్‌తో మహిళా సంఘాల్లో పారదర్శకత పెంచాలి

## వెలుగు ఏపీఎం వెంకట రామారావు

**సాతానిగూడెంలో 'సాక్ష్యం' యాప్‌పై మహిళా సంఘాలకు అవగాహన సదస్సు**



**కామేపల్లి,అక్టోబర్ 1(జనంసాక్షి):** మహిళా స్వశక్తి సంఘాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే లక్ష్యంగా సెర్ప్ 'సాక్ష్యం' యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని మండల వెలుగు ఏపీఎం ఎం. వెంకట రామారావు తెలిపారు. కామేపల్లి మండలం పరిధిలోని సాతానిగూడెం గ్రామంలోని శ్రీ లక్ష్మీ గ్రామ సమాఖ్య పరిధిలో గురువారం మహిళా సంఘాల సభ్యులకు'సాక్ష్యం' యాప్ వినియోగం, సంఘ సమావేశాల నిర్వహణ,డిజిటల్ విధానం వల్ల కలిగే ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంఘాల ప్రతి సమావేశం వివరాలు,సభ్యుల హాజరు,తీసుకున్న ముఖ్య నిర్ణయాలు, ఆర్థిక లావాదేవీలను ఎప్పటికప్పుడు సాక్ష్యం యాప్‌లో డిజిటల్ రూపంలో నమోదు చేయాలని మండల అధికారి వెలుగు ఏపిఎం సూచించారు. దీనివల్ల పర్యవేక్షణ సులభతరమవ్వడమే కాకుండా సంఘాల నిర్వహణ మరింత క్రమబద్ధంగా మారుతుందన్నారు. సీఆర్‌పీ ఆదూరి సత్యవతి మాట్లాడుతూ మహిళలు పొదుపు అలవాటును పెంచుకోవాలని, అంతర్గత రుణాలను సమయానికి చెల్లిస్తూ ప్రభుత్వం అందించే జీవనోపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు దొంగల జ్యోతి, కార్యదర్శి మామిడాల కుమారి, కోశాధికారి దొంగల సరస్వతి, వివోఏ కళ్యాణిలతో పాటు గ్రూపు సభ్యులు అంజలి, బాలమిత్ర,స్వప్న, సౌజన్య,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎంపీడీవో సంకీర్త్



**పినపాక, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పినపాక మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సంకీర్త్ ప్రజలందరికీ భద్రతా సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నందు మాట్లాడుతూ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కల్వర్టులు, లోతట్టు వంతెనల వద్దకు ఎవరూ వెళ్లకూడదని, ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలతో నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని తెలిపారు. వర్షాలకు తడిసి బలహీనపడిన మట్టి గోడలు, పాత ఇళ్లలో నివాసం ఉండేవారు వెంటనే అప్రమత్తమై ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ భవనాలలో ఆశ్రయం పొందవచ్చని సూచించారు. తెగిపడిన విద్యుత్ తీగలను, నీటిలో మునిగిన ట్రాన్స్‌ఫార్మర్లను, వర్షపు నీటిలో నిలిచిన విద్యుత్ స్తంభాలను తాకవద్దని, పశువులను విద్యుత్ స్తంభాల వద్ద కట్ట రాదని, విద్యుత్ ప్రమాదం జరిగితే, ఆ శాఖ అధికారులకు లేదా పంచాయతీ సిబ్బందికి సమాచారం ఇవ్వవచ్చని సూచించారు. వరద నీరు తాగునీటి వనరులలో చేరే ప్రమాదం ఉన్నందున, వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగడం సురక్షితమని, పిల్లలను చెరువులు, వాగులు, గుంతల వద్దకు పోనీయకుండా, పశువులను ఎత్తైన, సురక్షిత ప్రదేశాలలో ఉంచటం మేలని తెలిపారు. ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికారుల సూచనలు పాటించాలని, పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు. మీ గ్రామంలో ఏదైనా ఆపద లేదా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లేదా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మొబైల్ నెంబర్ 6303381852 కి సంప్రదించాలని సూచించారు .

# కృష్ణసాగర్‌లో ఘనంగా స్వచ్ఛతా కార్యక్రమాలు

## ఎంపీడబ్ల్యూ సిబ్బందికి ఘన సన్మానం

**బూర్గంపహాడ్ అక్టోబర్ 01 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ తాటి వాణి, ఉపసర్పంచ్ బి. మోహన్‌రావు ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ఐటీసీ వాష్, ఇతర ఐటీసీ సంస్థల ప్రతినిధులు, గ్రామస్తులు శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. వి.బి.జి. రామ్‌జీ ఆధ్వర్యంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పారిశుధ్య పరిరక్షణలో సేవలందిస్తున్న ఎంపీడబ్ల్యూ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన





**బూర్గంపహాడ్ అక్టోబరు 01 (జనంసాక్షి)** పత్తి పంటలో పురుగులు, తెగుళ్ల నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమగ్ర సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం, రోగ నిర్ధారణ క్షేత్ర సందర్శన నిర్వహించారు. బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు పలు సాంకేతిక సూచనలు అందించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ టి.భరత్ మాట్లాడుతూ పత్తిలో పురుగుల నియంత్రణకు ఉచ్చు పంటలు, అంటుకునే ఉచ్చులు, సరిహద్దు పంటలు, ఫెరోమోన్ ఉచ్చులను వినియోగించాలని సూచించారు. ఏటీఎంఏ డైరెక్టర్ బోడ దివ్య మాట్లాడుతూ రైతులు కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలు, సాంకేతిక సలహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు 19:19:19 పోషక ఎరువు, అంటుకునే ఉచ్చులను పంపిణీ చేశారు. క్షేత్ర సందర్శనలో పత్తి పంటలో పొగాకు చారల వైరస్ లక్షణాలను గుర్తించి, వ్యాధి వ్యాప్తికి వాహకంగా పనిచేసే త్రిప్స్ పురుగుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవాలి

## విద్యుత్ శాఖ డీఈ బండి శ్రీనివాసరావు

**మధిర, అక్టోబర్ 1 (జనంసాక్షి):** ప్రతి కుటుంబం సౌర విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి జరగటం వలన విద్యుత్తును పొదుపు చేయడమే కాకుండా విద్యుత్ వినియోగ ఖర్చులను తగ్గించుకోవచ్చని విద్యుత్ శాఖ డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ, రెడ్కో సంస్థ సంయుక్త మరియు సంబంధిత జాతీయ బ్యాంకు అధికారులతో కలిసి స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వినియోగదారులకు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. సోలార్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను విద్యుత్ సంస్థలు కొనుగోలు చేసే



అవకాశం ఉండటంతో వినియోగదారులకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజులపాటు అవగాహన, నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వినియోగదారులు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటో, విద్యుత్ బిల్లు, బ్యాంకు పాస్‌బుక్‌తో కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. మధిర విద్యుత్ శాఖ డిఈ బండి శ్రీనివాసరావు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు మధిర డివిజన్ స్థానిక ప్రజాప్రతినిధులు, రెడ్ కో సంస్థ మరియు బ్యాంకు అధికారులు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు సన్మానం



**ఎర్రుపాలెం, అక్టోబర్ 1 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవా సంకల్ప అభయాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు అనుమోలు సురేష్, జిల్లా నాయకులు, నూతక్కి.నరసింహారావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అంగన్ మిలన్ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్వాడి టీచర్లను వారి సేవలు గుర్తించి గురువారం అంగన్వాడి టీచర్లకు సన్మానం చేశారు. మండలంలోని రేమిడిచర్ల, లక్ష్మీ నగర్, అంగన్వాడీ,టీచర్, ఆదిలక్ష్మి ,రేమడిచర్ల, అంగన్వాడి, టీచర్లు, రాధ, యోగేశ్వరి, అరుణ, టీచర్లను, సన్మానించారు.సఖినివీడు గ్రామంలో రెండు అంగన్వాడి సెంటర్ లను సందర్శించి అంగన్వాడి టీచర్ని ఆయాను మరియు ఆశ వర్కర్లను శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంగనవాడి సిబ్బందిని మరియు ఆశ వర్కర్లను సేవలను గుర్తించారని వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కొమ్మినేని కృష్ణారావు మండల ఉపాధ్యక్షులు రావిరాల అచ్చారావు , సఖినివీడు గ్రామ బూత్ అధ్యక్షులు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి స్థానిక నాయకులు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ ఐ ఎల్ యు జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**మధిర, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ నందుఅక్టోబర్ 3వ తేదీ శనివారం జరిగే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ ఐఎల్ యు) 11 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు దిరిశాల జగన్ మోహన్ రావు, మధిర బార్ అధ్యక్షులు చావలి రామరాజు పిలుపునిచ్చారు. గురువారం మధిరలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి ఏఐఎల్ యు నాయకులు ప్రముఖ లాయర్లు హాజరు కానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యల పైన, ప్రజలకు అందాల్సిన న్యాయమైన హక్కుల అందించడం , ప్రజలకు సత్వర న్యాయం అందించడం కొరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై పలు తీర్మానాలను చేయనున్నట్లు తెలిపారు.జూనియర్ న్యాయవాదుల కు సీనియర్ న్యాయవాది కొల్లిపాక రమేష్ ప్లిడింగ్, డ్రాఫ్టింగ్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పార్థసారథి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులుమందడపు శ్రీనివాసరావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు చందాల శైలజ, కేంద్ర కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు హాజరై ప్రసంగించనున్నారని తెలిపారు. మధిర పట్టణంలో మొదటిసారి జరుగుతున్న న్యాయవాదుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ బార్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు, మేడేపల్లి సతీష్ కట్ట పూర్ణచంద్రరావు , సూరం శెట్టి సునీత అవ్వ విజయలక్ష్మి కుమారి , ఇటికాల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## విద్యాశాఖ అధికారిని కలిసిన ప్రైవేట్ స్కూల్ యజమాన్య సంఘాలు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్01 ( జనంసాక్షి):** జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. శంభు ప్రసాద్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల సంఘం (ఙఖీూఓం) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, విద్యా రంగ అభివృద్ధి, అలాగే ప్రభుత్వ నిబంధనల అమలు తదితర అంశాలపై డి ఈ ఓ తో సుదీర్ఘంగా చర్చించారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి శంభు ప్రసాద్, విద్యాశాఖ తరపున తగిన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చినట్లు ట్రస్మా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పి. రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణ ప్రసాద్, పాల్వంచ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షుడు ముర్తుజా, ప్రధాన కార్యదర్శి (మాస్టర్ మైండ్స్) రాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు (విజ్ఞాన్ స్కూల్) సోందు సాహెబ్, జాయింట్ సెక్రటరీ (ఆదర్శ స్కూల్) నాగభూషణంలతో పాటు వివిధ డివిజన్లకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జజీరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో వీబీజీ రామ్జి నిధులు రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతి భవనానికి గురువారం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దరూరి యోగానందచార్యులు, సర్పంచులు కుంటిగొర్ల శ్రీనివాస్, బింగి కృష్ణమూర్తి, మంచాల లలితరామ్మూర్తి, నాయకులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, బాసపోలు శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## వైద్య చికిత్సకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తాటి సత్యం కు (34000)వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్

**ఆళ్లపల్లి అక్టోబర్1(జనసాక్షి)** మండల కేంద్రంలోని పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన తాటి సత్యంకు(34000)వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ మండల ప్రజలు ఎవరైనా అనారోగ్య సమస్యలు ఏర్పడి ప్రైవేట్ హాస్పిటల్ లో చూపెట్టుకున్నవారు ఎవరైనా ఉంటే సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు పెట్టుకొని ఆర్థిక భరోసా పొందవచ్చని తెలిపారు వెంకటాపురం గ్రామానికి చెందిన తాటి సత్యం ఆరోగ్య సమస్యలు ఏర్పడగా కొంతమంది సలహాలతో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు



పెట్టుకున్నాడని. సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా (34,000) రూపాయలు చెక్కు రాగానే లబ్ధిదారునికి అందజేశామని తెలిపారు. మండల ప్రజలకు సేవ చేయడమే మా యొక్క ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ యొక్క ముందున్న లక్ష్యం అని అన్నారు.

## జిపి సిబ్బందికి ప్రమాద బీమా పై అవగాహన

**టేకులపల్లి, అక్టోబర్ 1(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా భద్రత కల్పించే ఉద్దేశంతో టేకులపల్లి ఎంపీడీవో శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం ప్రమాద బీమా పై (ఉండ ంఇ-ఇ-తిటవనిబిజీశ్రీ ఎనిబబీతీజీనిఇ-వ) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో సులానగర్ బీవో పరిధిలోని ముత్యాలంపాడు



ఎక్స్‌రోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అధికారులు బీమా పాలసీ ప్రయోజనాలు, నమోదు విధానం, ఇతర వివరాలను సిబ్బందికి వివరించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ప్రమాద బీమా పాలసీలు పొందేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఐపీఓ ఇల్లందు యాకయ్య, ఐపిపిబి మేనేజర్ శరత్ చంద్ర, ఎంవో అబ్దుల్‌తో పాటు పోస్టుమాస్టర్లు రాస మల్ల శ్రీరాములు, హసీం, శ్రీను, బాబురావు, రాగసుధ, హర్షిత, మహేష్, శివ, నరేందర్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ నెలలో 143 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

## సెప్టెంబర్ నెలలో 6 లక్షల 28 వేల 500 టన్నుల సాధించిన బొగ్గు ఉత్పత్తి

**మణుగూరు, అక్టోబర్ 01 (జనంసాక్షి):** సెప్టెంబర్ నెలలో ఎలినీనో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదు కావడంతో బొగ్గు ఉత్పత్తి పెరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పేర్కొన్నారు. గురువారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్పత్తి ఉత్పాదకత పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 6 లక్షల 28 వేల 500 టన్నులకు గాను 8 లక్షల 98 వేల 299 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడమైనది. సెప్టెంబర్ నెలలో సాధించిన ఉత్పత్తి 143 శాతం. అలాగే 01 ఏప్రిల్, 2026 నుండి 30 సెప్టెంబర్, 2026 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 44 లక్షల 68 వేల టన్నుల లక్ష్యానికి గాను 61 లక్షల 75 వేల 526 టన్నులు సాధించడం జరిగింది అనగా 138 శాతం సాధించడం జరిగింది. సెప్టెంబర్ నెలలో మణుగూరు ఏరియా 8 లక్షల 98 వేల 299 టన్నులను రవాణా చేయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్, 2026 నుండి 30 సెప్టెంబర్, 2026 వరకు ప్రోగ్రెస్సివ్ గా 62 లక్షల 37 వేల 474 టన్నులు రవాణా చేయడం జరిగింది. సెప్టెంబర్ నెలలో ఓవర్ బర్డెన్ మన డిపార్ట్ మెంటల్ గా 10 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 94 శాతంతో 9లక్షల35వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్, 2026 నుండి 30 సెప్టెంబర్, 2026 వరకు 64 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 53 లక్షల 31 వేల క్యూబిక్ మీటర్ల అనగా 83 శాతం తీయడం జరిగింది.పదవి విరమణ/మెడికల్ డెత్ అయిన ఉద్యోగులకు ఈ క్రింది విధంగా చెల్లింపులు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్టు టీఎం డి వెంకట రామారావు , ఏటిఎం (ఐఈడి) సిహెచ్.రాంబాబు , పర్సనల్ డిపార్ట్మెంట్ శ్యాంప్రసాద్ , పీకే ఓసి 4 ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి, ఈ ఈ. ఈ. శ్రీనివాస్, శ్రీనివాస్, డిటిఎం (సర్వే) ఎల్. దయాకర్ , డివై, సీఎంఓ డా. జ్యోతిర్మాయి, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కె. స్వప్న , పర్యావరణ అధికారి జె. శ్రీనివాస్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్ , డివై. పిఎం బి. శ్యామ్ ప్రసాద్, ఏక్సిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.






# కే టి పి ఎస్ ఆసుపత్రిని మెరుగుపరచండి వైద్య సేవలు మరింతగా అందించండి

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 01(జనంసాక్షి):** కేటీపీఎస్ ఆసుపత్రిలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక వైద్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. రామారావు టీజీ జెన్కో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.గురువారం కేటీపీఎస్ 'ఎ' కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రిలో ఎదురవుతున్న వివిధ మౌలిక, వైద్య సిబ్బంది సమస్యలపై టీజీ జెన్కో సీఎండీకి యూనియన్ తరపున లేఖ పంపినట్లు వెల్లడించారూ. ఆసుపత్రిలో అవసరమైనంత మంది ఫార్మసిస్టులు లేకపోవడంతో మందుల పంపిణీకి తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. ప్రస్తుతం ఒక్కరే ఫార్మసిస్ట్ విధులు నిర్వర్తిస్తున్నారని, ఆయన సెలవులో ఉన్నప్పుడు లేదా ఆదివారాల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతూ మరుసటి రోజు వరకు నిరీక్షించాల్సి వస్తోందన్నారు. సేవలు నిరంతరాయంగా అందేలా కనీసం ముగ్గురు ఫార్మసిస్టులను నియమించాలని కోరారు.? తగినంత సంఖ్యలో స్టాఫ్ నర్సులు లేక ప్రస్తుతం పనిచేస్తున్న వారిపై తీవ్ర అదనపు పనిభారం పడుతోందన్నారు. షిఫ్టు విధులు, అత్యవసర వైద్య సేవలకు ఆటంకం కలగకుండా నర్సులను కొత్తగా నియమించడం లేదా డిప్యుటేషన్‌పై కేటాయించాలని సూచించారు. ఆసుపత్రిలో ఇప్పటికీ పాత తరహా డార్క్ రూమ్ ఫిల్మ్ విధానమే కొనసాగుతుండటంతో పరీక్షల నిర్వహణలో ఆలస్యమవుతోందన్నారు. ఆధునిక డిజిటల్ ఎక్స్‌రే యంత్రాలను వెంటనే ఏర్పాటు చేస్తే రోగులకు త్వరితగతిన వైద్య నిర్ధారణ పరీక్షలు అందుతాయని స్పష్టం చేశారు.ఈ సమస్యలన్నింటినీ టీజీ జెన్కో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టికి తీసుకుని నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించాలని రామారావు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు శ్రీనివాసచారి, సత్యరాజ్, స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, తోలెం కోటేశ్వరరావు, ద్రాక్ష వేణు కుమార్, శివరాం, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు లింగయ్యకు ఘనసన్మానం



సన్మానం చేస్తున్న సిఆర్పిఎఫ్ మండల ఉపాధ్యక్షులు దాసరి మట్టయ్య

**పెన్ పహాడ్, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అనాజిపురం ప్రాథమిక పాఠశాలలోఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సూరారపు లింగయ్య మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల ఉపాధ్యక్షులు దాసరి మట్టయ్య ఆధ్వర్యంలో గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మట్టయ్య మాట్లాడుతూ లింగయ్య విద్యార్థులకు బోధించే విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ అదేవిధంగా వృత్తిపట్ల నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య , ఉపాధ్యాయులు శ్రీనివాస్, జానీపాష, సిఆర్పి సైదులు, అంగన్వాడి కార్యకర్తలు దాసరి యాదమ్మ, మామిడి వసంత, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ కవిత, నవిత తదితరులు పాల్గొన్నారు..

# విజయయంతంగా ముగిసిన ఏ.ఐ.కె. ఎం. ఎస్ అఖిల భారత మహాసభ



**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 1 (జనంసాక్షి)** ఏఐకేఎంఎస్ మహాసభ ముగిసింది. పోరాటపటిమ గల ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిస్తూ, గత బృందంతో కొత్త నాయకులు నాయకత్వం వహించనున్నారు.ఫాసిస్ట్ దాడులు, కార్పొరేట్ దోపిడీ, భూస్వాముల అణచివేతను తిప్పికొట్టడానికి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంఘటితం కావాలని రైతులను ప్రేరేపించాలని కొత్త అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కార్యకర్తలకు పిలుపునిచ్చారు; జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన ఉద్యమాలను నిర్మించాలి.ఎరుపు రంగు నేపథ్యంలో ఆకుపచ్చ గీత, నాగలి, కొడవలితో కూడిన కొత్త జెండాను 4వ మహాసభ ఏఐకేఎంఎస్ మహాసభఆమోదించింది.అనేక రైతు సమస్యలు, నీటి సంక్షోభం తీవ్రత, అప్రజాస్వామిక చట్టాల రద్దు, సీఈసీ జ్ఞానేస్ కుమార్కి శిక్షించాలని తీర్మానాలు ఆమోదించింది. ఏఐకేఎంఎస్ 4వ మహాసభ కామ్రేడ్ అజ్మీర్ సింగ్ హాల్ (ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్, ఖమ్మం)లో ముగిసింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు కామ్రేడ్ నిర్భయ్ సింగ్ దుడికే, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.వి. చలపతి రావు తమ భుజాలపై మోపబడిన బాధ్యతలను వినయంగా స్వీకరిస్తూ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.

గ్రామీణ భారతదేశ దోపిడీకి సంబంధించిన మూల సమస్యల పట్ల తమను తాము పునఃసమీక్షించుకోవాలని వారు అగ్రగామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే, తమ పనితీరును మార్చుకుని, జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన, పోరాటపటిమ గల ఉద్యమాలను నిర్మించేందుకు భూమిలేనివారు, వ్యవసాయ కార్మికులు, చిన్న, మధ్యతరహా రైతులను సంఘటితం చేయాలని వారికి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్-బీజేపీ, ఇతర డబుల్ ఇంజన్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కులపై చేస్తున్న ఫాసిస్టు దాడులను ప్రజా ఉద్యమాలను నిర్మించడం ద్వారా మాత్రమే తిప్పికొట్టగలమని వారు అన్నారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, ఆహార శుద్ధి, నిల్వ, మార్కెటింగ్ రంగాల నుండి అన్ని కార్పొరేషన్లు, దేశ, విదేశీ బహుళజాతి, కార్పొరేట్ సంస్థలను నిషేధించాలనే తమ డిమాండ్ను వారు నొక్కి చెప్పారు. ఈ నూతన సామ్రాజ్యవాద ధోరణి, రైతులపై భూస్వాముల దాడులను మరింతగా ప్రోత్సహించిందని, తెలంగాణ, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయల రైతుల పోరాటాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు.

రైతుల పోరాటానికి ఐక్య సంస్థగా ఎస్కేఎం అభివృద్ధిని ప్రశంసిస్తూ, వరి ధన్యానికి కేవలం 3 శాతం, గోధుమలకు ఒక శాతం కంటే తక్కువ మాత్రమే ధర పెంచడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు.

అంతకుముందు జరిగిన సమావేశం, కామ్రేడ్స్ఆశిష్ మిట్టల్, సుధాకర్లను ఉపాధ్యక్షులుగానూ, కామ్రేడ్లు బాలచంద్ర, రమిందర్ సింగ్లను కార్యదర్శులుగానూ, కామ్రేడ్ చిట్టిపాలో వెంకటేశ్వర్లుని కోశాధికారిగా, కామ్రేడ్స్ వి. వెంకట్రామయ్య, గౌనీ ఐలయ్య, సుశాంతో ఝా, దేబాజిత్ చౌదరి, శంభు ప్రసాద్, ధరంపాల్ సింగ్, జెడ్.పి.ఎస్.సి. నుండి కామ్రేడ్ ముఖేష్ మలౌత్లను సభ్యులుగా కలిగిన 15 మంది సభ్యుల కేంద్ర కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకుంది. వ్యవసాయ పోరాటాలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ సమావేశం తన జెండాను మార్చడం ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చింది. ఆమోదించిన కొత్త జెండాలో ఎడమవైపున ఆకుపచ్చ పట్టీపై నిలువుగా ఏఐకేఎంఎస్ చిహ్నం, వెడల్పాటి ఎర్రటి ఆధారంపై రైతులు, వ్యవసాయ కార్మికుల సాంప్రదాయ చిహ్నాలైన నాగలి, కొడవలి ఉన్నాయి. కార్పొరేషన్ల దాడులు తీవ్రతరం అవుతున్న కొద్దీ, పోరాటాలలో భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగ భాగస్వామ్యం పెరగడం ఖాయమనీ, పోరాటంలో ఇరు వర్గాల ఐక్యతకు జెండా ప్రతీకగా నిలవాలనే వాస్తవాన్ని గుర్తించి ఈ జెండాను రూపొందించారు.

ఈ సమావేశం 17 తీర్మానాలను పరిశీలించి, రాబోయే పోరాటాలకు మార్గనిర్దేశం చేసేందుకు వాటిని ప్రత్యేక అంశాలుగా అమోదించింది. వీటిలో పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకత; కరువు, వరదల శాస్త్రీయ నిర్వహణకు మద్దతు; కెన్ బెట్వా నదుల అనుసంధానానికి వ్యతిరేకత; రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ సమస్యను పరిష్కరించడం, నదీతీర ప్రాంతాల సూత్రాన్ని అమలు చేయడం, వ్యవసాయ-వాతావరణ మండలాలకు అనుగుణంగా పంటల సరళిని మార్చడం; స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను , ముఖ్యంగా అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకించడం; ఈ-20 పెట్రోల్ కోసం ఆహార ధాన్యాల నుండి ఇథనాల్ ఉ త్పత్తిని ప్రోత్సహించడాన్ని వ్యతిరేకించడం; కొనుగోలుకు హామీ ఇస్తూ సి2+50% వద్ద కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) అమలు; వ్యవసాయ కార్మికులతో సహా రైతులందరికీ రుణమాఫీ, ఆత్మహత్యలను ఆపడం; పేదరికాన్ని తగ్గించామన్న ప్రభుత్వ తప్పుడు వాదనలను ఖండించడం; గల్ఫ్, ఇరాన్, గాజా, లెబనాన్, సిరియాలపై సామ్రాజ్యవాద యుద్ధాలనూ, ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్నీ ఖండించడం; పెరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా, వంటి నల్ల చట్టాలను రద్దు చేయడం, వాటి కింద నిర్బంధంలో ఉన్న ఖైదీలందరినీ బేషరతుగా విడుదల చేయడం; భూ గరిష్ఠ పరిమితిని తగ్గించి, పేదలకు భూమిని పంపిణీ చేయడం; వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించడం వంటివి ఉన్నాయి. కార్పొరేట్ జోక్యం, ఆధిపత్యాలకు వ్యతిరేకంగా; బలవంతపు నిర్వాసితానికి వ్యతిరేకంగా; అటవీ హక్కుల అమలు కోసం, ఈ చట్టాల కింద గ్రామ సభల అధికారాలను నిరాకరించే ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా; చట్టానికి సవరణలకు వ్యతిరేకంగా; అలాగే, సీఈసీ జ్ఞానేష్ కుమార్ తొలగించి అరెస్టు కోసం చేయాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానాలు చేసింది.సుమారు 100 మంది వాలంటీర్లు రోజుల తరబడి చేసిన కృషిని అభినందిస్తూ ప్రతినిధులందరూ గట్టిగా చప్పట్లు కొట్టి వారిని వేదికపైకి ఆహ్వానించడం, ఆ తర్వాత 'అరుణోదయ' బృందం 'కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్' గీతాన్ని ఆలపించడంతో ఈ మహాసభ ముగిసింది. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ డుడికె నిర్భయ సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి జేవీ చలపతిరావు జాతీయో ఉపాధ్యక్షులు టి సుధాకర్ ఆశిష్ మిట్టల్, జాతీయ కార్యదర్శి రవీందర్ సింగ్ పాటియాల, జాతీయ కార్యవర్గ సభ్యులు వి వెంకట్రామయ్య, గోని ఐలయ్య, తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు

# రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్

◆ మల్లారం బిడ్డ సాయి వినీలకు అరుదైన గౌరవం..

◆ఎండీ జనరల్ మెడిసిన్‌లో ప్రతిభ..

తల్లిదండ్రులు, గ్రామస్థుల హర్షం.



**దమ్మపేట అక్టోబర్ 1 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం మాల్లారం గ్రామానికి చెందిన లక్ష్మీదాస్ పల్లయ్య?పద్మావతి దంపతుల కుమార్తె సాయి వినీల ఎండీ జనరల్ మెడిసిన్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి గోల్డ్ మెడల్‌కు ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకునే అవకాశం దక్కడం మల్లారం గ్రామానికే కాకుండా దమ్మపేట మండలానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.చదువుపై పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ లేదని సాయి వినీల నిరూపించారని నాయకులు, గ్రామ పెద్దలు అన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి వైద్య విద్యలో ఉన్నత స్థాయికి చేరుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మున్నూరు కాపు సంఘం నాయకులు, గ్రామ పెద్దలు సాయి వినీలను,ఆమె కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.సాయి వినీల గోల్డ్ మెడల్‌కు ఎంపిక కావడం గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యారంగంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సాయి వినీల విజయానికి ఆమె తల్లిదండ్రులు లక్ష్మీదాస్ పల్లయ్య,పద్మావతి అందించిన ప్రోత్సాహం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి?రాంబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు,మున్నూరు కాపు సంఘం నాయకులు చిన్నశెట్టి సత్యనారాయణ,వనమాల సూరిబాబు,చిన్నశెట్టి గోపీ,మధు,మాల్కారనీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు ప్రసాద్,టౌన్ అధ్యక్షుడు,గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా కోరం లవకుమార్ ఎన్నిక



**టేకులపల్లి, అక్టోబర్ 1(జనంసాక్షి):**
తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడిగా కోరం లవకుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి నక్క లక్ష్మీ ఆదేశాల మేరకు టేకులపల్లి మండలం తులా నగర్ గ్రామపంచాయతీలో వార్డు మెంబర్ గా విజయం సాధించిన కోరం లవకుమార్‌ను ఇల్లందు నియోజక వర్గ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కోరం లవకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వార్డు మెంబర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. వార్డు మెంబర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా,రాష్ట్ర స్థాయి ఫోరం నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తనను ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించేందుకు సహకరించిన తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం జిల్లా అధ్యక్షురాలు నక్క లక్ష్మీ, వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్‌లకు కోరం లవకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్‌జీఎఫ్ పోటీల్లో మైనారిటీ బాలికల ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) జిల్లాస్థాయి పోటీల్లో ఖమ్మం ముస్లిం మైనారిటీ బాలికల గురుకుల (గర్ల్స్-2) విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. అండర్-14 విభాగం కబడ్డీలో ప్రథమ, వాలీబాల్‌లో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే అండర్-17 విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, కబడ్డీలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. హాకీలో విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా, రెజ్లింగ్‌లో ఏకంగా ఆరుగురు క్రీడాకారిణులు రాష్ట్రస్థాయికి అర్హత సాధించి మెరిశారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాళ్లు సైదాబి, త్రివేణి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కోయగూడెం ఓసి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి: సిపిఎం డిమాండ్



**టేకులపల్లి,అక్టోబర్1(జనంసాక్షి):**
ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓసి లో మట్టి, బొగ్గు త్రవ్వకం పనుల్లో భూములు కోల్పోయిన గిరిజనుల కు ఉపాధి కల్పించాలని భూ నిర్వాసితుల సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు .గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెయ్యి ఎకరాల సాగు భూములు కోల్పోయిన గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రైవేటు కంపెనీలు మొదటి ప్రాధాన్య తగా నిర్వాసితులకు ఉపాధి కల్పించే విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక మంది యువకులు వృత్తి పరమైన శిక్షణ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాల్వో డ్రైవింగ్, టెక్నికల్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇతర ప్రాంతాల నుంచి కార్మికు లను తీసుకుని రావడాన్ని నివారిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం మండల అధ్యక్షులు ఈసం నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కడుదుల వీరన్న, మండల కమిటీ సభ్యులు కుంజ రమేష్,పూనెం స్వామి, ఈసం రామకృష్ణ, దనసరి సుదర్శన్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణం కార్మికులు సంఘటితం కావాలి

### ఐ ఎఫ్ టి యు పిలుపు

**టేకులపల్లి, అక్టోబర్ 1(జనంసాక్షి):**
భవన, ఇతర నిర్మాణ కార్మికులు సంఘటితం కావాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పిలుపునిచ్చారు.గురువారం ఆత్మకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రతి నెల ఒకటవ తారీఖున తప్పనిసరిగా పని బంధు పాటించాలని అన్నారు. కార్మికులు సంఘ అభివృద్ధి కోసం తమ హక్కులు సౌకర్యాల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.భవన ఇతర నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ధనసరి నరేష్, అలేం రాజు, కళ్యాణ్ రవీందర్, ఇస్లావత్ నామ,గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.






## సామాన్యుడి వజ్రాయుధం సమాచార హక్కు చట్టం

### కమిషనర్ పి.వి.శ్రీనివాసరావు

**ఖమ్మం కార్పొరేషన్ , అక్టోబర్ 1 (జనంసాక్షి)**
సమాచార హక్కు చట్టం సామాన్య పౌరుడికి వజ్రాయుధం వంటిదని తెలంగాణ సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి.శ్రీనివాసరావు అన్నారు.గురువారంనాడు ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల లో ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన జరిగిన సమాచార హక్కు చట్టం -స్వరూప స్వభావాలు అనే అంశంపై జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలు,చరిత్ర, గతం వర్తమానం భవిష్యత్తు గురించి విద్యార్థులుఅధ్యయనం చేయాలని సూచించారు.కళాచరిత్ర ను ఈనాటి విద్యార్థులు తెలుసుకోవాలని పేర్కొన్నారు శ్రీశ్రీ లాంటి కవులు సందర్శించిన కళాశాల లో చదువుతున్నామని సగర్వంగా నిలవాలని కోరారు.జవాబుదారితనం ఉండాలనే ఆలోచనతో ఈ చట్టం వచ్చిందని, పౌర సమాజానికి పారదర్శకత ఉండాలనే ఆకాంక్ష తో ఆర్టిఐ-2005 లో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించారని తెలిపారు. విద్యార్థులు సామాజిక అవగాహన తోపాటు ,పౌరబాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించడం ముఖ్యమన్నారు. రాజ్యాంగ వ్యవస్థలగురించి అవగాహన ఈకలిగిఉండటం అనివార్యమని వెల్లడించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ ఎన్ శాస్త్రి, ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి,పూర్వ విద్యార్థి వంజాకులలక్ష్మీ నారాయణ ,గెంటేలనారాయణరావు మనుమడు శ్రీనివాసరావు, అధ్యాపకులు బంగారా, డా.వైరవివర్ధన్, డా.లక్ష్మణరావు,పి.నరసింహారావ, అజిత్, అప్పారావు కె.శ్రీనివాస్, వివిధ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

◆ఇద్దరు నిర్వాహకులతో పాటు ఆరుగురు పట్టివేత..

◆ నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

**కొత్తగూడెం క్రైమ్ , అక్టోబర్ 1, (జనంసాక్షి)**
పాల్వంచ దమ్మపేట సెంటర్‌లోని త్రివేణి స్కూల్ సమీపంలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. పట్టణ ఎస్సై టీ. నాగరాజు ఆధ్వర్యంలో గురువారం ఈ దాడి జరిగింది.దాడిలో వ్యభిచార కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించిన ఇద్దరు నిర్వాహకులు మేడిపల్లి సంధ్య అలియాస్ ప్రశాంతి, చిన్నపాటి బేబీ శ్యామల అలియాస్ అనూషతో పాటు నలుగురు మహిళలు, ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2,000 నగదు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై టీ. నాగరాజు వెల్లడించారు.

# అంతమ్మగూడెం, దోతిగూడెం కెమికల్ పరిశ్రమలను వెంటనే మూసివేయాలి





కెమికల్ పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్

**చౌటుప్పల్ అక్టోబర్ 1(జనంసాక్షి)**

పోచంపల్లి మండలం పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో కొనసాగుతున్న కెమికల్ పరిశ్రమల వల్ల స్థానిక ప్రజలు, రైతాంగం తీవ్ర నష్టాన్ని , అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆ పరిశ్రమలను ప్రభుత్వం వెంటనే మూసివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెమికల్ పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని సూచించారు.

గురువారం పోచంపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో ఉన్న కెమికల్ పరిశ్రమలను ఎత్తివేయాలని, పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలల నుండి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వరకు 11 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించుకుంటూ ఆర్డిఓ కార్యాలయం ముందు నిర్వహించిన మహాధర్నకు ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఈ కెమికల్ పరిశ్రమల నుండి వెలువడుతున్న విషపూరిత రసాయనాలు, పొగ, వ్యర్థాల కారణంగా వాయు, నీటి కాలుష్యం కోరలు చాచిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యం వల్ల వ్యవసాయ భూములు, పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పండించిన పంటలు కూడా విషతుల్యంగా మారుతున్నాయని తెలిపారు. వ్యవసాయంతో పాటు పశు పోషణ, చేతివృత్తులపై ఆధారపడిన వృత్తిదారులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వదిలే వాయువుల్లో 12 రకాల ప్రమాదకరమైన రసాయనాలు గాలిలో కలుస్తున్నాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సి.పి.సి.బి.) అధికారులు గుర్తించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కాలుష్య గాలిని పీల్చడం వల్ల స్థానిక ప్రజలు క్యాన్సర్, చర్మవ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం, కిడ్నీ సమస్యలు వంటి అనేక ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీల్లో స్థానికులకు అవకాశం కల్పించకపోవడం, నష్టపోతున్న రైతులను గుర్తించకపోవడం దారుణమన్నారు. కాలుష్యానికి కారణమవుతున్న ఈ కెమికల్ పరిశ్రమలను తక్షణమే ఇక్కడి నుండి తరలించాలని, అలాగే కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల కాలుష్యం వల్ల పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. 2019 నాటి కమిటీ సూచనల ప్రకారం సంవత్సరానికి ఎకరానికి రూ. 52,000 చొప్పున తక్షణమే చెల్లించాలి. అలాగే, పరిశ్రమల యాజమాన్యాలు కలెక్టర్ కార్యాలయంలో 2021లో జమ చేసిన రూ. 23 లక్షల పంట నష్టపరిహారాన్ని వెంటనే రైతులకు పంపిణీ చేయాలి డిమాండ్ చేసినారు. కాలుష్యం కారణంగా పడావు పడ్డ అన్ని వ్యవసాయ భూములకు పంట నష్టపరిహారం అందజేయాలని, పంటలు, భూములు, భూసారం, నీటి వనరులు మరియు ఇతర ఆస్తులకు జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి న్యాయమైన పరిహారం అందించాలని అన్నారు. పొల్యూషన్ మరియు రైతుల నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీల్లో గ్రామ రైతులకు, ప్రజలకు అవకాశం కల్పించాలని, ప్రజా అభిప్రాయాలను సేకరణ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నష్టపోయిన రైతులను గుర్తించడం కోసం వెంటనే రీ-సర్వే చేపట్టాలి. కాలుష్య ప్రభావిత భూములు, పంటలు, నీటి వనరులు మరియు జీవనోపాధి నష్టాలను సమగ్రంగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన పెద్ద ఎత్తున కొనసాగిస్తా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని డిమాండ్ చేసినారు. పరిశ్రమల వల్ల కలుషితమైన భూగర్భ జలాలు, చెరువులు, బోరుబావులు మరియు ఇతర నీటి వనరులను శాస్త్రీయంగా పరీక్షించి, నివారణ చర్యలు చేపట్టాలి. పరిశ్రమల నుండి వెలువడే విషపూరిత వాయువులు, పొగ మరియు రసాయన వ్యర్థాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ కాలుష్యాన్ని నియంత్రించాలని అన్నారు. అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల ప్రజలకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న ప్రభావాన్ని గుర్తించేందుకు సమగ్ర ఆరోగ్య సర్వే చేపట్టాలని, కాలుష్యం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు కోల్పోతున్న జీవనోపాధిపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి, వారికి తగిన నష్టపరిహారం మరియు పునరావాస సహాయం అందించాలి సూచించారు. గ్రామ ప్రజల మరియు రైతుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్య సమస్యపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో గ్రామ ప్రజలు, రైతు సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, పరిశ్రమల నుండి వెలువడే పొల్యూషన్ అంచనా వేయడానికి పొల్యూషన్ తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో గారికి డిమాండ్లతో కూడిన మెమొరండాన్ని అందించగా వారు ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ 15 రోజులలోపు రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపడతామని, రైతులకు జరుగుతున్న నష్టపరిహారాన్ని అంచనా వేయడానికి రీసర్వే చేయిస్తామని, మిగతా సమస్యలపై జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులతో చర్చించి తగు చర్యలు చేపడతానని హామీ ఇచ్చినారు.

ఈ కార్యక్రమానికి సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శివర్గ సభ్యులు సిపిఎం ప్రసాదం విష్ణు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, రాయగీర్ కిష్టయ్య, సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిల్ల లింగారెడ్డి, మంచాల మధు చౌటుప్పల్ మండలం కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి చింతల సుదర్శన్, సీపీఎం నాయకులు బండారు నరసింహ, ఆదిమూలం నందీశ్వర్ పొట్ట శ్రీనివాస్ బోధస్ వెంకటేష్ కొండే శ్రీశైలం కొంతం సుశీల శ్రీనివాస్ రెడ్డి కాసం వెంకటేశం నేరేడు మహేష్, చీరిక అలివేలు, బత్తుల దాసు పకీరు పెంటా రెడ్డి పకీరు లక్ష్మమ్మ చెరుకు సత్తయ్య అంజయ్య, , సామ జంగారెడ్డి, కల్కూరి బిక్షపతి, నెల్లికంటి జంగయ్య, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, రైతులు జి. దామోదర్ రెడ్డి, కే మహేష్, ఆర్ రామిరెడ్డి, ఆర్ ధనలక్ష్మి, వీ రేణుక, జి. రామచంద్రారెడ్డి, ఎం సత్తయ్య, సత్యం, అర్జున్ రెడ్డి, జి మల్లేష్, బి బిక్షపతి, మల్లారెడ్డి, ఎల్లమ్మ, రాకేష్, శ్రీశైలం తో పాటు స్థానిక గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రమాద బీమాతో బాధిత కుటుంబానికి భరోసా

## పీఎం సురక్ష బీమా యోజన కింద నామినీకి రూ.2 లక్షల క్లెయిమ్ అందజేత..

**చండూరు, అక్టోబర్ 1 (జనంసాక్షి)**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), ధన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) కింద మంజూరైన రూ. 2 లక్షల బీమా క్లెయిమ్‌ను నామినీకి అందజేశారు. చండూరు మండలం తాస్కాని గ్రామానికి చెందిన హనుమంతు వెంకటయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ఆయన గతంలో బీమా పథకంలో నమోదు చేసుకున్నందుకు గాను క్లెయిమ్ మంజూరైంది. ఈ మేరకు వెంకటయ్య కుమారుడు హనుమంతు రాముకు రూ. 2 లక్షల బీమా మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ శాఖ మేనేజర్ శ్రావణ్ కుమార్, సీఎఫ్ఎల్ కోఆర్డినేటర్ సాల్వాది ప్రభాకర్, సీఎఫ్ఎల్ అసోసియేట్ అవుల అశోక్ పాల్గొని నామినీకి బీమా చెక్కును అందజేశారు. ఆపద సమయంలో బీమా పథకాలు బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మాజీ మంత్రి ఆర్డీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జీవితాంతం ప్రజల కోసం పని చేసిన మహానాయకులు ఆర్డీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, రాజేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, వీరన్న నాయక్, ఆలేటి మాణిక్యం, లవణ్ కుమార్, యామా సంతోష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం

## అభివృద్ధి, ఇచ్చిన హామీలపై సమాధానం లేదు

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, అక్టోబర్ 1 (జనం సాక్షి):**



సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల అర్థరహితమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు పూర్తయి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సిరిసిల్లలో 'ప్రజాపాలన సభ' పేరుతో జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగంలో అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన సమాధానాలు కనిపించలేదని విమర్శించారు. చేయబోయే పనులపై స్పష్టమైన రూపకల్పన లేదని, చేసిన పనులను చెప్పుకోవడానికి కూడా ప్రభుత్వం వద్ద చెప్పుకోదగ్గ ఘనతలు లేవని అన్నారు. కేటీఆర్ అడిగిన ప్రశ్నల్లో ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా, 'ఫిరంగులు పేలుద్దాం', 'గద్దెలు కూల్చుదాం' వంటి గత్తర మాటలతో రాజకీయ విమర్శలకు దిగడం సరికాదని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ ఉద్యమకారులపై ఫిరంగులు ఎక్కుపెట్టిన వ్యక్తి నేడు ఈ విధంగా ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతున్న తీరు మనిషి మాట్లాడాల్సిన మాటలేనా అని ఆయన ప్రశ్నించారు. 'జాతి' పేరుతో పదేపదే మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మానవ జాతి విలువలు, రాజకీయ సంస్కారం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, కేవలం ఒక వ్యక్తిని, ఒక కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. వ్యక్తిగత కక్షలు, కక్షసాధింపు రాజకీయాలకు స్వస్తి చెప్పి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి, హామీల అమలుపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు పరిమితమవుతున్న ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు వివేకానందాస్ మోడల్ స్కూల్ విద్యార్థులు




రామన్నపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలకు రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థులు మాస్టర్ తాడూరి ఉమేష్ నంద, కుమారి నోముల కృతిక జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ తెలిపారు. విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్ది, వారి విజయానికి కారణమైన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టి) కృషిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. జిల్లా స్థాయి పోటీల్లోనూ వీరు రాణించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను, పి.ఈ.టి సాయి ను పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఉత్తమ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు



నూతనకల్ అక్టోబర్ 1( జనంసాక్షి) నూతనకల్ మండలంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం, సెప్టెంబర్ 5 ను పురస్కరించుకొని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు ప్రకటించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగంపల్లి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పంతులు యోగానంద్ కు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల కేటగిరిలో ఉత్తమ అవార్డు అందుకున్నారు.మరియు అలావత్ రమేష్ బయో సైన్స్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు తీసుకున్నారు.గత 5 సంవత్సరములుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగంపల్లిలో ఎస్ఎస్సి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి, పాఠశాల అభివృద్ధికి పిల్లల సంఖ్య పెంపుకు ఆటో సౌకర్యం కల్పించడం, ఎన్.ఎం.ఎం.ఎస్ ఇన్స్పైర్ లో పాఠశాల పిల్లల ఎంపిక, వెనకబడిన పిల్లలకు లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు, పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణం, అత్యాధునిక లేబరేటరీ సౌకర్యంతో పిల్లలకు డిజిటల్ క్లాసులు అందిస్తూ పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తూ పాఠశాలకు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు పంతులు యోగానంద్, అలావత్ రమేష్ లకు ఉత్తమ అవార్డులు రావడం లింగంపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రానున్న కాలంలో పాఠశాల అభివృద్ధికి ఇంకా మెరుగ్గా పిల్లలకు విద్యను అందిస్తామని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై కే వీరశేఖర్

### తిరుమలగిరిలో అవగాహన ర్యాలీ, మానవహారం



తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 01 (జనంసాక్షి): సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుమలగిరి ఎస్ ఐ కే వీరశేఖర్ సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగంగా గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు.తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్ వంటి కీలక సమాచారాన్ని ఎవరికీ వెల్లడించ వద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసాలను అరికట్టవచ్చని ఎస్ఐ వీర శేఖర్ తెలిపారు.

## తోటి మెకానిక్ కుటుంబానికి

# అండగా నిలిచిన సహచరులు

### సుకన్య సమృద్ధి ఖాతాల్లో రూ.50 వేల జమ



చింతపల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి) చింతపల్లి మండల కేంద్రంలోని తమతో కలిసి పనిచేసిన మెకానిక్ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తోటి మెకానిక్‌లు అండగా నిలిచారు. మృతి చెందిన మెకానిక్‌కు ఇద్దరు కుమార్తెలు ఆదిమల్ల లాస్య, ఆదిమల్ల అనన్య ఉన్నారు. వారి భవిష్యత్ కోసం మెకానిక్ సంఘం సభ్యులు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ మొత్తాన్ని చింతపల్లి పోస్టాఫీసులో ఇద్దరు బాలికల పేర్లపై సుకన్య సమృద్ధి యోజన ఖాతాల్లో చెరో రూ.25 వేల చొప్పున జమ చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ బాలికల భవిష్యత్‌కు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు ఉప్పరమోని కిరణ్, దస్తా రఫీల్, నాగ శ్రీపాల్, ఎం.డి. కాజ, ఎస్కె బిక్కన్, కె. నరేష్, సిహెచ్ వెంకటేష్,రామకృష్ణ , మస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



## హెచ్‌డీపీఎస్ పత్తి సాగుతో అధిక దిగుబడులు

### చింతపల్లిలో రైతులకు శిక్షణ

చింతపల్లి, అక్టోబర్ 01(జనంసాక్షి) మిషన్ ఆన్ కాటన్ ప్రొడక్టివిటీ కార్యక్రమంలో భాగంగా హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (హెచ్‌డీపీఎస్) పత్తి సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం చింతపల్లి రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌డీపీఎస్ పద్ధతిలో పత్తి సాగు విధానం, అధిక మొక్కల సాంద్రత, వరుసల మధ్య దూరం, మొక్కల మధ్య దూరం, మొక్కల పెరుగుదల నియంత్రణ, కేనపీ అభివృద్ధి, చీడపీడల నివారణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.హెచ్‌డీపీఎస్ విధానంలో ఎకరాకు సుమారు 25 వేల నుంచి 30 వేల మొక్కల సాంద్రత సాధించవచ్చని అధికారులు తెలిపారు. సుమారు 60 సెం.మీ. వరుసల మధ్య దూరం, 10 సెం.మీ. మొక్కల మధ్య దూరం పాటించడం ద్వారా అధిక మొక్కల సాంద్రతను సాధించవచ్చని వివరించారు. పత్తి మొక్కల అధిక పెరుగుదలను నియంత్రించేందుకు ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్ల వినియోగం, పంట పరిస్థితులకు అనుగుణంగా యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏడీఏ దేవరకొండ శ్రీలక్ష్మి, ఎంఏఓ చింతపల్లి శ్రావణ కుమారి, ఏఈఓ మౌనికతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో సర్పంచ్‌కు సమాచారం కరువు!

### ఆర్డీవోకు ఫిర్యాదు.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి..

చండూరు, అక్టోబర్ 1 (జనంసాక్షి) నల్లగొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించడంపై వివాదం నెలకొంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బుధవారం చండూరు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.గ్రామంలో ప్రభుత్వ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక రాజకీయ నాయకులు, రేషన్ డీలర్‌తో కలిసి అధికారులు నిర్వహించారని, అయితే తనతో పాటు ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి సైతం ఈ కార్యక్రమం గురించి తెలియదని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం పాటించాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు, మార్గదర్శకాలను పరిశీలించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే సంబంధిత జీపీఓ, అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాలను గ్రామపంచాయతీతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని, విచారణ వివరాలను లిఖితపూర్వకంగా అందించాలని ఆర్డీవోను కోరారు.



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నఎన్నికల కమిషనర్ ను తొలగించాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, కొలిశెట్టి యాదగిరి రావు



తుంగతుర్తి అక్టోబర్ 1 (జనం సాక్షి) సర్ ప్రక్రియలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ మిశ్రను తొలగించి సర్ ప్రక్రియ ను వెంటనే ఆపాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు, గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్ ప్రక్రియను ఆపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఒక ఆయుధం లాంటిదని కానీ ఆ ఓటు లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ మిశ్రా ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు, ఎన్నికల కమిషనర్ అధికార బిజెపి పార్టీకి ఏజెంట్గా పని చేస్తూ మన ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఈ దేశంలో ఉన్న పౌరుల హక్కుగా భావించే ఓటు ను అకారణంగా తొలగించే ప్రయత్నం చేస్తున్నాడు అని అన్నారు, ఇప్పటికే తొలగించిన ఓట్లను అర్హత కలిగిన వారిని వెంటనే చేర్పించాలని తారతమ్యం లేకుండా స్వయం అధికారాలతో ప్రజలకు ఆటంకం కలగకుండా ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా ఉండకుండా పౌరుల హక్కులను కాపాడే విధంగా ఎన్నికల కమిషనర్ ఉండాలని ఆ విధంగా లేకుండా ప్రభుత్వానికి ఏజెంట్గా పని చేస్తున్న జ్ఞానేశ్వర్ ను తొలగించాలని అన్నారు, ఈ సర్ కార్యక్రమం ద్వారా ఈ మధ్యకాలంలో జరిగిన రాష్ట్రాల ఎన్నికలలో పశ్చిమబెంగాలు బీహార్ తమిళనాడు రాష్ట్రాలలో బిజెపి ఓడిపోతుందని ఉద్దేశంతో వారికి అనుకూలంగా లేని ఓట్లను తొలగించి తద్వారా ఆ రాష్ట్రాలలో దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన మాట వాస్తవమని ఇప్పుడు కూడా రాబోయే కాలంలో వివిధ రాష్ట్రాలలో గాని కేంద్రంలో తిరిగి అధికారం పొందడం కోసం ఈ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓట్లను మరియు బిజెపికి వ్యతిరేకంగా పడే ఓట్లను తొలగించే ప్రక్రియ చేపట్టడమే సర్ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని అందుకే సర్ ప్రక్రియను వెంటనే ఆపాలని వారి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు జాజుగాల్ల ముత్తయ్య, మడిపెద్ది యాదగిరి ,బోయిన మల్లయ్య, లింగయ్య, జలంధర్, నాగేష్ ,మల్సూర్, మహబూబ్ ,యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

# జీవితాంతం ప్రజల కోసం పని చేసిన మహానేత ఆర్డీఆర్

◆ఆర్డీఆర్ తో 40 ఏళ్ల అనుబంధం మరువలేనిది
◆కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమే లక్ష్యం
◆వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట (జనంసాక్షి): మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ఆర్డీఆర్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డితో తనకు 40 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉందని తెలిపారు. దామన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా దామన్న ముందుండి అండగా నిలిచేవారని, తన రాజకీయ జీవితంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆర్డీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని



మాజీ మంత్రి ఆర్డీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్డులో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో, 60 ఫీట్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాజీ మంత్రి ఆర్డీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# బహుజన సమరభేరిని విజయవంతం చేయాలి

చింతపల్లి, అక్టోబర్ 01(జనంసాక్షి) బహుజన సమరభేరిని విజయవంతం చేయాలని బీఎస్పీ చింతపల్లి మండల అధ్యక్షుడు కంబాలపల్లి వెంకన్న అన్నారు.. కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9న బడంగ్‌పేట్‌లో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సమరభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. చింతపల్లి మండల అధ్యక్షుడు కంబాలపల్లి వెంకన్న ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ కూలీలతో కలిసి సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంట్ ఇన్‌చార్జి నల్ల ప్రసాద్, దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి గాలి ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ ఇన్‌చార్జి నల్ల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ నాయకత్వంలో నిర్వహించనున్న సమరభేరి సభకు బహుజనులు, రైతులు, వ్యవసాయ కూలీలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బహుజన రాజ్యాధికార సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ కూలీలు, బహుజనులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై గుర్రంపోడులో అవగాహన పాదయాత్ర

గుర్రంపోడు: అక్టోబర్ 01 (జనంసాక్షి): తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ నెలను సైబర్ భద్రతా అవగాహన మాసంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో గుర్రంపోడులో గురువారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక పాదయాత్ర నిర్వహించారు. ఆగండి? ఆలోచించండి? ఆ తర్వాతే నమ్మండి" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సీఐ పాల్గొని ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నకిలీ అరెస్టుల పేరుతో చేసే మోసాలు, నగదు బదిలీ సంకేతాలు మరియు త్వరిత స్పందన సంకేతాల ద్వారా జరిగే మోసాలు, రహస్య సంకేత సంఖ్యల పేరుతో జరిగే మోసాలు, నకిలీ పెట్టుబడి పథకాలు, నకిలీ ఉద్యోగ అవకాశాలు తదితర ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని, వ్యక్తిగత వివరాలు, రహస్య సంకేత సంఖ్యలు, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట (జనంసాక్షి): వయోవృద్ధుల హక్కులు, ఆత్మగౌరవం, ఆరోగ్య భద్రతతో పాటు వారి సంక్షేమానికి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ వ్యవస్థలు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ నిర్మాణంలో, జిల్లా అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదని కొనియాడారు. కుటుంబం అంటే కేవలం రక్తసంబంధీకులే కాకుండా స్నేహ బంధాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయన్నారు. విశ్రాంతి సమయంలో మళ్లీ ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురికాకూడదన్నారు. వయోవృద్ధులు ప్రతిరోజూ ఒక స్పష్టమైన ప్రణాళికతో సమయం గడపాలని సూచించారు. ఉద్యోగులైన పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మ్యాండేటరీ పేరెంటల్ సపోర్ట్ యాక్ట్ అందుబాటులో ఉందని తెలిపారు. బాధిత తల్లిదండ్రులు కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకుంటే, పిల్లల జీతం నుంచి నిర్దేశిత మెయింటెనెన్స్ మొత్తాన్ని కట్ చేసి నేరుగా తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలో జమ చేసే అధికారం కలెక్టర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు. దీనితో పాటు పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ కూడా అమలులో ఉందని వివరించారు. జిల్లాలోని ప్రతి బీపీ, షుగర్ బాధితుడి సమాచారం పీహెచ్‌సీల వారీగా ప్రభుత్వం వద్ద నమోదై ఉందని, బాధితులకు క్రమం తప్పకుండా ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలిపారు. కంటి, మోకాళ్ల ఆపరేషన్లతో పాటు అవసరమైన చోట ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేటలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో నడుస్తున్న డే కేర్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, అదనపు కలెక్టర్ హరిసింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ వివి సన్యాసయ్య, డిడబ్ల్యుఓ నరసింహారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు సీనియర్ సిటిజన్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా కదలాలి




సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేటలో జరగనున్న అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆహ్వాన సంఘం అధ్యక్షులు చామల అశోక్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, హింస, ఆయుధ పోటీకి వ్యతిరేకంగా ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. యుద్ధాల వల్ల ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం కోసం జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, అధ్యక్షులు తొగటి మురళి, ప్రధాన కార్యదర్శులు బూర వెంకటేశ్వర్లు, గుగులోతు రాజారాం, ఖమ్మంపాటి రాము తదితరులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శించిన డి డబ్ల్యు ఓ శ్రీనివాస్

రామన్నపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి): రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని గురువారం జిల్లా సంక్షేమ అధికారి చిలుకూరి శ్రీనివాస్ సందర్శించారు. ప్రాజెక్ట్ పరిధిలో రిక్రూట్ మెంట్ కు సంబంధించిన అప్లికేషన్ పరిశీలించి సూపర్ వైజర్‌లతో రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ వెంకటరమణ, ఎ సిడిపివో పారిజాత జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

# చండూరులో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాల భూమి పూజ

## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, అక్టోబర్ 01 (జనంసాక్షి) చండూరు మున్సిపాలిటీ పరిధిలోని కస్తాల ఎక్స్‌రోడ్ వద్ద రాబోయే శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దేవీ నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని, ఉత్సవ నిర్వాహకులు మరియు వేద పండితులతో కలిసి శోభాయమానంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణలు, నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... ఏటా కస్తాల ఎక్స్‌రోడ్ వద్ద దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరి సహకారంతో



ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ సారి కూడా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సర్వాంగ సుందరంగా, విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. చండూరు పట్టణ ప్రజలపై, భక్తులపై జగన్మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆధ్యాత్మికంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, ఉత్సవ కమిటీ సభ్యులు, మరియు పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు సమర్పించారు. ఉత్సవాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



# చాడలో ఘనంగా శ్రమదానం

## పారిశుద్ధ్య పనుల్లో స్వయంగా పాల్గొన్న సర్పంచ్ ఆకుల శ్రీను

## స్వచ్ఛ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మోటకొండూరు, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):-**
'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని చాడ గ్రామంలో భారీ ఎత్తున శ్రమదానం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ స్వయంగా పాల్గొని పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సర్పంచ్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు అత్యుత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసికట్టుగా గ్రామంలోని ప్రధాన వీధులను, పరిసరాలను శుభ్రం చేసి శ్రమదానం ఆవశ్యకతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారత్ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో నిరంతరం భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - కొండమల్లేపల్లి సర్కిల్ సీఐ నవీన్ కుమార్

**గుర్రంపోడు , అక్టోబర్ 01(జనంసాక్షి)**
సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని కొండమల్లేపల్లి సర్కిల్ సీఐ నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో–2026 కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఆగండి, ఆలోచించండి, ఆ తర్వాతే నమ్మండి" అనే ముఖ్యమైన సందేశంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో విపరీతంగా పెరిగిపోతున్న డిజిటల్ అరెస్టులు, యూపీఐ మోసాలు, క్యూఆర్ కోడ్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు (ఫేక్ జాబ్ ఆఫర్స్) మరియు పెట్టుబడుల పేరిట జరుగుతున్న రకరకాల సైబర్ నేరాల పట్ల ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకూడదని సీఐ స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో గుర్రంపోడు ఎస్ఐ ఎన్. వెంకన్న,పలువురు స్థానికులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు - తెలంగాణ ఉద్యమకారుడికి గౌరవం

## ఇందిరమ్మ ఇల్లు - సొంతింటి కల సాకారం

**హాలియా జనం సాక్షి అక్టోబర్ 1**
హాలియా మున్సిపాలిటీ, 9వ వార్డు, శాంతినగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారిణి యానక యాదమ్మ (అలియాస్ తెలంగాణ సత్యం), భర్త సతీష్ గారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి చేకూరడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.నాగార్జునసాగర్ శాసనసభ్యులు గౌరవనీయులు కుందూరు జయవీర్ రెడ్డి గారి సహకారంతో, "సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబం హక్కు" అనే లక్ష్యంతో అమలవుతున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా మరో పేద కుటుంబం సొంతింటి కల నెరవేరింది.తెలంగాణ ఉద్యమకారుడికి ఇది కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు? దక్కిన గౌరవం, నిలిచిన ఆత్మగౌరవం.కార్యక్రమ విశేషాలుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో:మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డివైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు ప్రతిరూపం మాజీ మంత్రి ఆర్డీఆర్



**సూర్యాపేట (జనంసాక్షి):**
మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆర్డీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ప్రజల కోసం జీవితాంతం కృషి చేసిన దామోదర్ రెడ్డి సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.ప్రజాసేవ, పేదల సంక్షేమం, సామాజిక అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## టీయుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు

**సూర్యాపేట (జనంసాక్షి):**
దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు చేపట్టే ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజె ఐజెయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.నేడు జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం కొత్త బస్టాండ్ వద్ద వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఆ తర్వాత సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ, అక్షరమే ఆయుధంగా జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టుల సమస్యలను



పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయని పేర్కొన్నారు. వృత్తిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, బస్సు పాస్ లో రాయితీలో కూడా వన్ బై థర్డ్ కాకుండా 50% బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంటరీ వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ వ్యవస్థగా పరిగణించే జర్నలిజం రంగానికి రక్షణ లేకుండా పోయిందని, జర్నలిస్టుల హక్కుల రక్షణకై జర్నలిస్టులపై దాడులు నియంత్రించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, సీనియర్ జర్నలిస్టులు సుంకర బోయిన వెంకటయ్య, కందుకూరి యాదగిరి, శిగ సురేష్, మల్లేష్, షేక్ రషీద్, గుడిపూడి రామకృష్ణ, కందుల నాగరాజు, ఉయ్యాల నరసయ్య, మాదగోని వేణు, పల్లె మణి బాబు,రామకృష్ణ, కొండ్లె కృష్ణయ్య, తండు వెంకన్న, సురేందర్, దుర్గం బాలు, జహీర్, శంకర్, వల్దాస్ శంకర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంపై హాలియా మున్సిపల్ అధికారులు రైడింగ్

**హాలియా జనం సాక్షి అక్టోబర్ 1**



మున్సిపల్ కమిషనర్ శ్రీ కే. రవీందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, హాలియా పురపాలక సంఘ పరిధిలో ప్లాస్టిక్ డిస్పోజబుల్స్ మరియు ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక తనిఖీలు (రైడింగ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపార సంస్థలు మరియు వ్యక్తులకు జరిమానాలు విధించబడ్డాయి.ఈ సందర్భంగా అధికారులు వ్యాపారులు మరియు ప్రజలకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, "ప్లాస్టిక్ రహిత హాలియా" నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా జూట్ సంచులు, బట్ట సంచులు వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ వినియోగంపై నిబంధనలను కఠినంగా అమలు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ శ్రీ రవికుమార్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఖలీల్, మున్సిపల్ జవాన్లు అశోక్, వెంకటయ్య, శ్రీను మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్తిరెడ్డిగూడెంలో 45వ జిల్లాస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు

**మోటకొండూరు,సెప్టెంబర్ 30 (జనంసాక్షి):**
మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానం వేదికగా అక్టోబర్ 4న (ఆదివారం) 45వ జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల షూటింగ్ బాల్ ఎంపికలు జరగనున్నాయి. తెలంగాణ స్టేట్ షూటింగ్ బాల్ అసోసియేషన్ సౌజన్యంతో, యాదాద్రి భువనగిరి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ఈ ఎంపికలు ప్రారంభం




కానున్నాయి. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు నిబంధనలు పాటించాల్సి ఉంటుందనీ నిర్వాహకులు తెలిపారు.ఏప్రిల్ 1, 2007 తర్వాత జన్మించిన జూనియర్ బాలబాలికలు మాత్రమే ఈ ఎంపికలకు అర్హులు,ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు విధిగా తమ ఆధార్ కార్డుతో పాటు 10వ తరగతి బోనఫైడ్ లేదా ఎస్సెస్సీ మెమోను తప్పనిసరిగా వెంట తీసుకురావాలి. ఆసక్తి, ప్రతిభ గల క్రీడాకారులు సకాలంలో మైదానానికి చేరుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ కార్యదర్శి మానస, జాతీయ క్రీడాకారుడు బన్నీ ఒక ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన నంబర్లు,బన్నీ: 7660896781ఆశిష్ 7036465048.